APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | గురువారం, 2 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 36 | పేజీలు 1 2 | వెల : 5/-

### నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం
దేశ సేవలో ఎప్పుడూ ముందే..
ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..
ఒక నిర్మాణాత్మక శక్తి... శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి



2లో..




విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం నీలగిరి వార్త కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్ దర్శనం శనివారం. - మేనేజ్మెంట్

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు



**సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ**

**గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం**

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాల ని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్ఛార్జ్

-మిగతా 2లో



# 13 నుంచి ప్రైవేట్ కళాశాలల సమ్మె

**తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడి**

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.వెయ్యి కోట్లు ఈ నెల 12వ తేదీలోపు విడుదల చేయకుంటే 13 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఈడీ తదితర కళాశాలలు సమ్మె చేస్తాయని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమా-ఖ్య ప్రకటించింది. ఆరోజు నుంచి తరగతులు బంద్ చేస్తామని తెలిపింది. దసరాలోపు రూ.600 కోట్లు, దీపావళినాటికి మరో రూ.600 కోట్లు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఇటీవల సమాఖ్య నేతలతో చర్చలు జరిపి ప్రకటించారు. ఈ హామీ మేరకు ఇవ్వకపోవడంతో సమాఖ్య నేతలు బుధవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సమాఖ్య ప్రధాన కార్యదర్శి కేఎస్ రవికుమార్, కోశాధికారి కొడాలి కృష్ణారావు, ఇతర నేతలు సునీల్కుమార్, నాగయ్య చౌదరి తదితరులతో కలిసి ఛైర్మన్ డాక్టర్ ఎన్.రమేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. "దసరాలోపు రూ.600 కోట్లు ఇస్తామని చెప్పి రూ.200 కోట్లే

-మిగతా 2లో

### బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

**వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా**

**స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత**



**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచే సిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపిం చారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే

-మిగతా 2లో

### సిఎస్తో డిజిపి మర్యాదపూర్వక భేటీ

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** నూతనంగా డిజిపిగా శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించా రు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీ.జీగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు.

# జనజీవన స్రవంతిలో కలవండి

బాధ్యతల స్వీకరణ అనంతరం మావోయిస్టులకు నూతన డీజీపీ శివధర్రెడ్డి పిలుపు

17 వేల ఖాళీల భర్తీకి ప్రతిపాదనలు పంపినట్టువెల్లడి

పోలీసులకు తెలిసింది ఖాకీ బుక్కేనని వ్యాఖ్య



**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని రాష్ట్ర నూతన డీజీపీ శివధర్రెడ్డి పిలుపుని చ్చారు. బుధవారం ఆయన హైదరాబాద్లో డీజీపీగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ లొంగిపోయే మావోయిస్టులకు ఎలాంటి వేధింపులు ఉండవని, వారిపై ఉన్న కేసుల విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తామన్నారు. నాలుగైదు నెలలుగా తెలంగాణ పోలీసులు చేస్తున్న ప్రయత్నాల వల్ల కేంద్ర కమిటీ సభ్యురాలు సుజాతక్క సహా అనేక మంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల రాసిన లేఖలో ఆయుధాలు వదిలేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. పోలీసుశాఖలో దాదాపు 17వేల ఖాళీల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయని, త్వరలోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు తమ ముందున్న ప్రధాన సవాలు స్థానిక సంస్థల ఎన్నికలని, శాంతియుతంగా పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు పింక్ బుక్ సిద్ధం చేస్తున్నామని చెబుతున్నాయని, దీన్ని ఎలా ఎదుర్కొంటారన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ తమకు పింక్, రెడ్, వైట్ బుక్కులు తెలియవని, తమకు తెలిసిందల్లా ఖాకీ బుక్కేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శాంతిభద్రతల అదనపు డీజీ మహేశ్భగవత్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం శివధర్రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్వర్మ, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులను మర్యాదపూర్వకంగా కలిశారు.

### పార్టీ మారకపోతే తెలంగాణ భవన్కు
# ఎందుకు రాలేదు?

**భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ను ఒక్కసారైనా కలిశారా?**

**ప్రకాశ్గౌడ్, కాలె యాదయ్యలను ప్రశ్నించిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు**

**బండ్ల కృష్ణమోహన్రెడ్డి, గూడెం మహిపాల్రెడ్డిల క్రాస్ ఎగ్జామినేషన్ 4న**




**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** "మీరు కాంగ్రెస్ పార్టీలో చేరకపోతే... తెలంగాణ భవన్కు ఒక్కసారి కూడా ఎందుకు రాలేదు. భారత రాష్ట్ర సమితి నిర్వహించిన ఆందోళనల్లో పాల్గొన్నారా? గులాబీ కండువా కప్పుకొంటున్నారా? భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ను ఒక్కసారైనా కలిశారా? అసెంబ్లీలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలతో కలిసి కూర్చుంటున్నారా?" అని ఎమ్మెల్యేలు ప్రకాశ్గౌడ్, కాలె యాదయ్యలను.. వారిపై పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదు చేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్ల తరఫు న్యాయవాదులు ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీ ఫిరాయింపులపై ఫిర్యాదు చేసిన పల్లా రాజేశ్వర్రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్లను.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్రెడ్డి, ప్రకాశ్గౌడ్, కాలె యాదయ్య, గూడెం మహిపాల్రెడ్డిల తరఫు న్యాయవాదులు సెప్టెంబరు 29న క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా బుధవారం అసెంబ్లీలో స్పీకర్ సమక్షంలో ఫిరాయింపు నోటీసులు స్వీకరించిన ఎమ్మెల్యేలను వారిపై ఫిర్యాదు చేసిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదుల క్రాస్ ఎగ్జామినేషన్కు ఏర్పాట్లు చేశారు. అయితే సమయం సరిపోకపోవడంతో.. ప్రకాశ్గౌడ్, కాలె యాదయ్యల విచారణ మాత్రమే పూర్తయింది. బండ్ల కృష్ణమోహన్రెడ్డి, గూడెం మహిపాల్రెడ్డిల క్రాస్ ఎగ్జామినేషన్ ఈ నెల 4న

-మిగతా 2లో



# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు

**జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ**

**ఆడిపాడిన ఆడపడచులు.. యువత కేరింతలు**



**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** తొమ్మిది రోజుల పాటు సందడి చేసిన బతు కమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్ బండ్పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్నగర్లో నిర్వహించిన బతుకమ్మ గిన్నీస్ బుక్లో చోటు సాధించింది. వచ్చే యేడాది

-మిగతా 2లో

# 3న అలయ్ బలయ్ కార్యక్రమం

## ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం



**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

## పార్టీ మారకపోతే తెలంగాణ భవన్‌కు

# ఎందుకు రాలేదు?

-మొదటి పేజీ తరువాయి

నిర్వహించాలని స్పీకర్ నిర్ణయించారు.

**ఎందుకు ఖండించలేదు..**

తాజా విచారణలో ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్యలకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు సుమారు 85–90 ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. "మీరు పార్టీ మారినట్లుగా అన్ని ఆధారాలున్నాయి. స్వయంగా ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. పక్కన అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి, ఆ పార్టీ ఇతర నాయకులు ఉన్నారు. మీ సామాజిక మాధ్యమ వేదికల్లో దీనికి సంబంధించిన పోస్టులు చేశారు. మీరెక్కడా పార్టీ మారలేదని ప్రకటించలేదు. మీపై వస్తున్న కథనాలను ఖండించలేదు. భారత రాష్ట్ర సమితి నేతలతో జరిగిన సమావేశాల్లో ఎందుకు పాల్గొనలేదు? కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి పలు ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించినా.. మీరెందుకు హాజరు కాలేదు? పార్టీ మారకపోతే.. మీ నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలు జరిగినా ఎందుకు పాల్గొనలేదు?" అని ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.

**సీఎం సూచనతోనే ఆయనను కలిశా: కాలె యాదయ్య**

తాను సీఎంను కలవడానికి అపాయింట్‌మెంట్ కోరగా... దిల్లీకి వెళున్నానని, అక్కడికి వచ్చి కలవాలని రేవంత్‌రెడ్డి సూచించడంతో.. దిల్లీలో ఆయనను కలిశానని కాలె యాదయ్య వివరణ చెప్పినట్లు తెలిసింది. 'ఆ సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అప్పటి రాష్ట్ర ఇన్‌ఛార్జి మీ పక్కనే ఉన్నారు కదా?' అని న్యాయవాదులు ప్రశ్నించగా.. వారిని తాను కలవలేదని, ముఖ్యమంత్రిని మాత్రమే కలిశానని యాదయ్య చెప్పినట్లు సమాచారం. 'మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, మీరు కలిసి.. భారత రాష్ట్ర సమితి, భాజపా కార్యకర్తలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు కదా?' అని అప్పటి సంఘటనకు సంబంధించిన ఫొటోలను చూపించి న్యాయవాదులు ప్రశ్నించినట్లు తెలిసింది. న్యాయవాదులు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య సమాధానాలిచ్చినట్లు సమాచారం. తాము పార్టీ మారలేదని వారు స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది. 4న బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డిల క్రాస్ ఎగ్జామినేషన్ అనంతరం.. మిగిలిన నలుగురి విచారణను స్పీకర్ ఎప్పుడు నిర్వహిస్తారనే అంశంపై ఇంకా స్పష్టత లేదు. అయితే సుప్రీంకోర్టు సూచనల మేరకు ఈ నెల 30లోగా పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్నవారిపై విచారణ పూర్తిచేయాల్సి ఉంది.

# 13 నుంచి ప్రైవేట్ కళాశాలల సమ్మె

-మొదటి పేజీ తరువాయి

ఇచ్చారు. ఆ కొద్దిగానైనా ఇచ్చినందుకు బాధతోనే కృతజ్ఞతలు చెబుతున్నాం. మొత్తం రూ.1,200 కోట్లలో మిగిలిన రూ.వెయ్యి కోట్లను ఈ నెల 12లోపు విడుదల చేయాలి. లేకుంటే సమ్మెకు దిగుతాం. ప్రభుత్వానికి విద్యారంగం చివరి ప్రాధాన్యంగా ఉన్నట్లు అర్థమైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం తిరిగాం. కాబూలీవాలాల మాదిరిగా వదిలిపెట్టడం లేదంటూ అవమానించినా దిగుమింగుకున్నాం. బకాయిల చెల్లింపుపై ఒక్కోశాఖ ఒక్కో రకంగా చెబుతోంది. ఇకపై సీఎం కార్యాలయంతో తప్ప మిగిలిన శాఖల అధికారులతో బకాయిలపై చర్చించేది లేదు. ఈ నెల 13 నుంచి 18 వరకు నిరసన, సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తాం. ఒక్కోరోజు ఒక్కో రూపంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి నిరసన పోరాటాలు చేస్తాం. 2,500 కళాశాలల యాజమాన్యాలతో హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటుచేస్తాం. దానికి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా ఆహ్వానిస్తాం.. ఆయన హాజరై బకాయిల చెల్లింపుపై స్పష్టతనివ్వాలి. ఈ విద్యాసంవత్సరంతో కలుపుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం మొత్తం రూ.10 వేల కోట్లను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. అందులో సగం గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలోనివే. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును మీరే తెచ్చుకోండని ప్రభుత్వశాఖలకు విద్యార్థులను పంపించాలన్న ఆలోచన కూడా ఉంది. అవసరమైతే విద్యార్థులతో కలిసి 'చలో హైదరాబాద్' చేపడతాం" అని పేర్కొన్నారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ సమ్మెలో భాగంగా కార్యాలయాల ముట్టడి, రాస్తారోకోలు, రైల్‌రోకోలు, బంద్‌లు లాంటివి ఏవైనా ఉండొచ్చని చెప్పారు. సమావేశంలో సమాఖ్య నేతలు కె.రాందాస్, అల్జాపూర్ శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఎక్కబోతూ ప్రమాదానికి గురైన ఎఎస్ఐ

## చికిత్స పొందుతూ మృతి

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** రైలు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారిపడి ఏఎస్సై మృతిచెందారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. వికారాబాద్ రైల్వే ఎస్‌హెచ్‌వో హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని చించోలి తాలూకా మర్పల్లికి చెందిన మారుతి (49) కలబురగి జిల్లా జేడీ హల్లి పీఎస్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి విధులకు వెళ్లేందుకు తాండూరు రైల్వేస్టేషన్‌లో రాత్రి 11 గంటల సమయంలో యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కేందుకు యత్నించారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారి రైలు కింద పడ్డారు. రెండు కాళ్లు విరిగిపోవడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. రైల్వే సిబ్బంది శ్రీను, నదీమ్ ఆయన్ను వెంటనే తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు కలబురగిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే ఎస్‌హెచ్‌వో తెలిపారు.

# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

## దేశ సేవలో ఎప్పుడూ ముందే.. ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..

## ఒక నిర్మాణాత్మక శక్తి... శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ వెల్లడి





**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భరతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

## ప్రభుత్వ సొమ్ము రూ.కోటి కొట్టేసి,

# బాయ్ ఫ్రెండ్ బ్యాంక్ ఖాతాలోకి..



**జీతాలు ఇచ్చేప్పుడు ఓ ఉద్యోగి పేరును అదనంగా చేర్చి నిధులు డ్రా**

**అధికారులు శ్రుతిని ఉద్యోగం నుంచి తొలగించి, విచారణ**

**రూ.1.05 కోట్ల నిధుల రికవరీకి ఎండీ వల్లూరు క్రాంతి ఆదేశాలు**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :** ఎలాగో అకౌంట్స్ ఏజీఎంలు డబ్బుల చెల్లింపుల లెక్కల విధులను సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఆ డబ్బులను కొట్టేసినా అడిగే దిక్కు ఉండరని శ్రుతి భావించింది. ప్రభుత్వ సొమ్మును తన ప్రియుడి బ్యాంకు ఖాతా వేస్తోంది ఓ ఉద్యోగిని తెలంగాణ టూరిజం డిపార్ట్‌మెంట్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన ఉన్నతాధికారులను నివ్వెరపోయేలా చేసింది. ఆ శాఖలో శ్రుతి అనే ఉద్యోగిని జూనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తోంది. ఆమె తన ప్రియుడి బ్యాంకు అకౌంట్‌లో రూ.1.05 కోట్ల ప్రభుత్వ డబ్బును వేసింది. ఆమె చేస్తోన్న మోసాలు ఎట్టకేలకు బయటపడ్డాయి. శృతి నాలుగేళ్ల క్రితం టూరిజం డిపార్ట్‌మెంట్‌లో కన్సల్టెంట్‌గా చేరింది. అనంతరం ఔట్‌సోర్సింగ్ విధానంలో జూనియర్ అకౌంటెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది. ఆ శాఖ సిబ్బందికి ఆర్టీజీఎస్ ద్వారా జీతాలు పంపించే విధులను ఆమెకు అప్పజెప్పారు. ఆ డబ్బుల వివరాలను అకౌంట్స్ ఏజీఎంలు పర్యవేక్షించాల్సి ఉంటుంది. వారు సరిగ్గా పనిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు. వారి తీరును ఆసరాగా చేసుకుని శ్రుతి మోసాలు చేయడం ప్రారంభించింది. ఎలాగో అకౌంట్స్ ఏజీఎంలు డబ్బుల చెల్లింపుల లెక్కల విధులను సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఆ డబ్బులను కొట్టేసినా అడిగే దిక్కు ఉండరని శ్రుతి భావించింది. నెల జీతాల చెల్లింపుల వేళ వెండర్ పేరుతో కొంత మొత్తాన్ని అదనంగా లెక్కల్లో చూపించేది. 27 నెలల పాటు ఆమె మోసాలకు పాల్పడుతున్నప్పటికీ ఉన్నతాధికారులు గుర్తించలేదంటే వారు ఎలా విధులు నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు శ్రుతి ఈ కాలంలో రూ.1.05 కోట్లను కొట్టేసింది. ఆ డబ్బులో రూ.80 లక్షలు ఓ బ్యాంకు అకౌంట్‌లో పడ్డాయి. ఆన్‌లైన్‌లో జీతాలు ఇచ్చేటప్పుడు ఓ ఉద్యోగి పేరును శ్రుతి అదనంగా చేర్చి, నిధులు డ్రా చేసుకుంది. శ్రుతికి నాలుగు వేర్వేరు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ఇటీవల ఆ శాఖలో సరిగ్గా పనిచేసే అధికారి ఒకరు చేరారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆ ఎండీ లెక్కలన్నింటినీ పరిశీలించారు. దీంతో శ్రుతి చేసిన బాగోతం, ఆమె అన్ని నిధులను కొట్టేస్తున్న కనిపెట్టలేకపోయిన వారి నిర్లక్ష్యం బయటపడింది. శ్రుతి తన ప్రియుడి ఖాతాలో డబ్బును జమ చేసినట్లు నిర్ధారణ అయింది. నిర్లక్ష్యంగా పనిచేసిన అకౌంట్స్ ఏజీఎంలను కూడా సస్పెండ్ చేశారు. శ్రుతిపై కేసు నమోదు చేయించారు అధికారులు. శ్రుతిని ఉద్యోగం నుంచి తొలగించి, విచారణ చేపట్టారు. అకౌంట్స్ ఏజీఎంల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని శ్రుతి కొట్టేసిన రూ.1.05 కోట్ల నిధులను రికవరీ చేయాలని ఎండీ వల్లూరు క్రాంతి ఆదేశాలు జారీ చేశారు.

## బిసి హక్కుల కోసం

# బిఆర్ఎస్ ఉద్యమించాలి

-మొదటి పేజీ తరువాయి

కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు. బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూత



**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి(73) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన గత కొద్దిరోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ఆయన నివాసంలో ఉంటూ అక్కడే చికిత్స పొందుతున్నారు. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వారం రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించగా... అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ నెల 4న తుంగతుర్తిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**రాజకీయ ప్రస్థానం**

ఖమ్మం జిల్లా పాతలింగాల గ్రామానికి చెందిన రాంరెడ్డి నారాయణరెడ్డి, కమలమ్మ దంపతులకు 1952 సెప్టెంబరు 14న దామోదర్‌రెడ్డి జన్మించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు శ్రీరామసాగర్ జలాలను తరలించేందుకు విశేష కృషి చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి 1985 నుంచి 2009 వరకు ఐదుసార్లు పోటీ చేయగా.. నాలుగుసార్లు గెలుపొందారు. ఒక్కసారి మాత్రమే ఓటమి పాలయ్యారు. 1988, 1989లలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. 1994లో కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 1999లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి... తెదేపా అభ్యర్థి చేతిలో ఓటమి చవిచూశారు. 2004లో తెదేపా అభ్యర్థిపై విజయఢంకా మోగించారు. సూర్యాపేట నియోజకవర్గం నుంచి 2009లో నాటి తెరాస అభ్యర్థిపై గెలుపొంది.. వై.ఎస్. మంత్రివర్గంలో ఐటీశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2014, 2018, 2023 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు.

**దామోదర్‌రెడ్డి మృతి తీరని లోటు: సీఎం రేవంత్‌రెడ్డి**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. దామోదర్‌రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దామోదర్‌రెడ్డి మృతిపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ....జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్

-మొదటి పేజీ తరువాయి

మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశం పై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.



# ఆ పార్టీలకు ఓట్లడిగే అర్హత లేదు: రామచందర్‌రావు




**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బుధవారం కరీంనగర్‌లో జడ్పీటీసీ ఎన్నికల ఇన్‌ఛార్జులు, పార్టీ మండల అధ్యక్షు లతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడంతోపాటు 2028లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కేంద్ర నిధులను దారి మళ్లించి.. గ్రామాలు, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు కూడా పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల పేర్లను ప్రకటించడంతోపాటు త్వరలో బీఫాంలు కూడా అందజేస్తామని ప్రకటించారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు.

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు

-మొదటి పేజీ తరువాయి

మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొ న్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం
02.09.2025


# వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

- సతీ సమేతంగా పూజల్లో పాల్గొన్న ఏఎంసీ మాజీ చైర్మన్ వర్త్య విట్టల్ నాయక్.

- దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా...

- సుఖ సంతోషాలతో ఉండాలి...వినాయక గ్రూప్ ఆఫ్ చైర్మన్

**తాండూరు, అక్టోబర్ 1: నీలగిరి వార్త**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం శాంతినగర్ లోని వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం దుర్గాష్టమి సందర్భంగా హాస్పిటల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక గ్రూప్ ఆఫ్ చైర్మన్ తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ వర్త్య విటల్ నాయక్ సతీమణి కిష్టమ్మ (కోకట్ హెచ్ఎం) ఆసుపత్రిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు, ఆసుపత్రికి వచ్చే వారందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. గత పది రోజులుగా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు హిందూ బంధువులు అందరూ ఎంతో భక్తిశ్రద్ధల జరుపుకున్నట్లుగా విజయదశమి పండుగను కూడా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బూరుగడ్డ దేవస్థానానికి వంట సామాగ్రి బహుకరణ

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానానికి ఊదల.గణేష్ (నర్సాయిగూడెం) గ్రామ వాస్తవ్యులు దేవాలయానికి వంట సామాగ్రిని బహుకరించారు వీటి విలువ 11316-00 రూపాయలుఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ %ం% ధర్మకర్తలు కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు సిబ్బంది, పాల్గొన్నారు,



# సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన టిడిపి నేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామంలో గత ప్రభుత్వం కేటాయించిన ఇసుక ర్యాంప్ కాలనీ కి వెళ్లే రోడ్డు మార్గం అధ్వానంగా గుంతల మయంగా మారిన రోడ్డుకు టిడిపి నాయకుడు కొవ్వూరు మండల తెలుగు యువత ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ మరమ్మతులు చేయించారు. ఐ పంగిడి ప్రభుత్వ కాలనీ గ్రామస్తులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ కి కాలనీకి వెళ్లే రోడ్డు గురించి పలుమార్లు రోడ్డు సమస్యను తెలియజేశారు. వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 30 వేల సొంత డబ్బుతో రోడ్డుకు పనులు మరమ్మతులు చేయించారు. రోడ్డు శుభ్రం చేయించి గుంతలలో గ్రావిల్ వేయించారు. జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ వర్షం వస్తే ఈ రహదారి చాలా అధ్వానంగా ఉండేదని కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని తన దృష్టికి రావడంతో ఈ మరమ్మతులు చేయించానని అన్నారు ఈ రోడ్డు వేయించిన జొన్న బాలకృష్ణను గ్రామస్తులు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ పంగిడి గ్రామ 4 వార్డు నెంబర్ బొల్ల నాగరాజు 1.వార్డు నెంబర్ కామన బుల్లిరాజు మరియు పాలడుగుల వాసు,సిరిబొమ్మల నరేష్,సిరిబొమ్మల శివ,వీరమల్ల శివ ,సతీష్ ,నాగేంద్ర, పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ లు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ విసి హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్, అభ్యర్థులు ఎన్నికలలో ఉపయోగించే వాహనాలు,మైక్ లు, భోజనాలు, ఫ్లెక్సీ, లేబర్ చార్జీలు, కరపత్రాలు, పోస్టర్లు,ఎల్ ఈ డి స్క్రీన్ లు తదితర అంశాలకు చెందిన వస్తువుల ధరల వివరాలు రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. మున్సిపాలిటీలలో ఎన్నికల కోడ్ అమలులో లేదని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ వంటివి ఉండవని తెలిపారు. సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేసినచో తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల విషయంలో అందరు సహకరించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీల కొరకు అనుమతులు తీసుకోవాలని, ర్యాలీలను ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు వీడియో రికార్డులు చేస్తారని, అభ్యర్థులు తమ ఖర్చులను ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని తెలిపారు. సభలలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు



తెలిపారు. ఎవరికైనా ఎలక్షన్ పై సందేహాలు ఉన్నా, పిర్యాదు చేయాలనుకున్న కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని అక్కడ పిర్యాదు చేస్తే విచారించి సమస్యను పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జడ్పీ సీఈవో వివి అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు,బి ఆర్ ఎస్ నుండి బడుగుల లింగయ్య యాదవ్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిజెపి నుండి ఎం డి హబీద్, సిపిఐఎం తరఫున కోట గోపి, , బిఎస్పీ నుండి స్టాలిన్, సిపి ఐ నుండి బెజవాడ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి,తదితరులు హాజరయ్యారు

# జైతవరంలో జీఎస్టీ పై అవగాహన

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జైతవరం గ్రామంలో జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా పశువైద్యాధికారి గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తీసివేసిందని ప్రజలకు నిత్యవసర సరుకులు అవసరమైన వస్తువులు కొనుక్కునేటప్పుడు జీఎస్టీని ఒక అవసరం లేదన్నారు. జైతవరం గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి అధ్యక్షతన గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ ఉత్పత్తిలు, పశువులకు సంబంధించిన మందులు విషయంలో కూడా జీఎస్టీ తగ్గిందని అన్నారు. ఎంపీటీసీ. పి. ముత్యాల నాయుడు, ఉప సర్పంచ్ ఈ .చైతన్య గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పశు సంవర్ధకశాఖ సహాయకులు మోర్తా శ్రీనివాసరావు ,హార్టికల్చర్ అసిస్టెంట్ వరుణ్ సచివాలయ సిబ్బంది గ్రామంలో ప్రజలు పాల్గొన్నారు.




# ఎంపీటీసీ,జడ్పిటిసి ,సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికల అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి,

రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ మైరియు ఎలక్షన్ అథారిటి ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీలవారికీ కలెక్టర్ వివరించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ డి ఇ ఓ, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డి పి ఓ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి అధికారులను నియమించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కల్లెక్ట్రేట్ కార్యాలయము లో ఎన్నికల సందర్భంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోన్ నెంబరు 08416-23529 కు సంప్రదించాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుధీర్, (రెవెన్యూ) లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ,డి పి ఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# జిఎస్టి సవరణలతో పేదలకు ఊరట ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం మలకపల్లి జీఎస్టీ సంస్కరణతో దాదాపు 373 వస్తువులపై జిఎస్టి తగ్గటం కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో పేదలు, రైతులు,మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊరటనిచ్చిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.

మలకపల్లి గ్రామంలో కూటమి నాయకులతో కలిసి బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, సిసి రోడ్లు శంకుస్థాపన జీఎస్టీ తగ్గింపు పై ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు. మలకపల్లి గ్రామంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు రు 40 లక్షల వ్యయంతో నిర్మించే రెండు సిసి రోడ్లను కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు.. అనంతరం ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. గ్రామస్తులకు తగ్గిన జిఎస్టి గురించి అవగాహన కల్పించారు. అనంతరం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణలో ప్రజలకు నేరుగా ఉపశయనం కలిగిస్తాయని వ్యాపారస్తులు పాత రేట్లకు బదులుగా తగ్గిన రేట్లు అమలు చేయాలని అన్నారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ దాదాపుగా 373 వస్తువుల మీద జీఎస్టీ తగ్గుతుందని ఒక్కొక్క కుటుంబానికి 15 వేలు మిగులుతున్నాయని అన్నారు పాడి రైతుల పశువుల రక్షణ కొరకు గోకులం షెడ్లు మండలానికి 50 చొప్పున శాంక్షన్ అయ్యాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు సుబ్బారాయ చౌదరి, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, పైడిమెట్ల ఎత్తిపోతల పథకం చైర్మన్ ముళ్ళపూడి రామచంద్రమూర్తి, సర్పంచ్ రాపాక రాజేశ్వరి,మాజీ సర్పంచ్ ప్రకాష్ రావు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి ఎర్ర అబ్బులు సిద్దా దుర్గాప్రసాద్, తాళ్లపూడి మండల ఎమ్మార్వో ఎండిఓ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలను ఆదుకోవడమే కూటమి ధ్యేయం భీమరాజు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని టిడిపి సీనియర్ నేత జె భీమరాజు అన్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని డి సురవరం పంచాయతీ శివారు కట్టవాని అగ్రహారంలో బుధవారం పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని దీనికి ఓటమి ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఓటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు పూర్తిగా సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.



# నీలగిరివార్త
## సంపాదకీయం

# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు

**- జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ**

**- ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు**

**హైదరాబాద్,అక్టోబర్1నీలగిరి వార్త ప్రతినిధి**

తొమ్మిది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నీస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ



ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# ఆయుధ పూజకు ప్రాధాన్యం వాహన పూజలకూ ప్రత్యేకత

**హైదరాబాద్,అక్టోబర్1నీలగిరి వార్త ప్రతినిధి**

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్య్రం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ధి కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మురమళ్ళ సత్యనారాయణమూర్తి, పెండ్యాల అప్పారావు, గెడ్డం వీర్రాజు ,బెల్లంకొండ వెంకట రామారావు, కెవికె రంగారావు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను బుధవారం ఉదయం నుండి పంపిణీ చేశారు. దొమ్మేరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు.



# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

## - నేటితో ముగియనున్న శరన్నవరాత్రులు

**విజయవాడ,అక్టోబర్1నీలగిరి వార్త ప్రతినిధి**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను



ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

-----

## జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజి ఎమ్మెల్యే అన్నా.

**మార్కాపురం అక్టోబర్ 1 నీలగిరి వార్త ప్రతినిధి:**

ఒంగోలు టౌన్ స్థానిక ఎస్పీ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన ప్రకాశం జిల్లా సూపరిడెంట్ అఫ్ పోలీస్ వి.హర్ష వర్ధన్ రాజు ని మర్యాదపూర్వకంగాకలిసిన.గిద్దలూరు మాజిశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ..లి



# మహర్నవమి ఉత్సవాల్లో గజలక్ష్మి అలంకారంలో కనకదుర్గమ్మ కటాక్షం...

**మార్కాపురం, అక్టోబర్ 1 (నీలగిరి వార్త): ప్రతినిధి**

మార్కాపురం పదో వార్డ్, విజయ థియేటర్ సమీపంలోని శ్రీ నాగేంద్ర కనకదుర్గమ్మ ఆలయంలో మహర్నవమి వేడుకలు మంగళ వాతావరణంలో జరిగాయి. శరన్నవరాత్రుల తొమ్మిదవ రోజైన ఈ మహర్నవమి సందర్భంగా అమ్మవారిని గజలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలతో దేవాలయం భక్తికలశాలగా మారింది.ప్రధాన అర్చకులు పొచంబొట్ల ఉదయ్ కిరణ్ శర్మ, అప్పలాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేకం, అలంకారం, నైవేద్యం, దీపారాధన భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి. ఈ నవరాత్రుల్లో ప్రతీ రోజూ భిన్న అవతారాలలో దర్శనం ఇచ్చిన అమ్మవారు కనకదుర్గ, బాల త్రిపుర సుందరి, అన్నపూర్ణ, వైష్ణవి, రాజరాజేశ్వరి, కాత్యాయనీ, సంతానలక్ష్మి, సరస్వతి అవతా ం ా ల ు ు బ , ు ు లి చిరస్మరణీయంగాముంచెత్తాయి.సాంస్కృతిక వేడుకలు ఆకట్టు కున్నాయి ఆలయం ప్రాంగణంలో "జై దుర్గామాత" నినాదాలు మారుమ్రోగాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా కుంకుమార్చనలు నిర్వహించగా, భక్తులు కీర్తనలు, నృత్యాలు, పూనకాలతో ఉత్సాహ వాతావరణాన్ని నెలకొల్పారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేష ఆదరణ పొందాయి. చిన్నారులు పాటలు, శ్లోకాలు, నృత్యాలు, కోలాటాలతో ఆకట్టుకోగా, పోటీలు ఉత్సవ ఆనందానికి మరింత చక్కదిద్దాయి.కమిటీ పర్యవేక్షణలో భక్తి వాతావరణంఈ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు దేవస్థాన కమిటీ శ్రద్ధగా చేపట్టింది. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, ప్రసాదం, దర్శన ఏర్పాట్లు సమృద్ధిగా చేశారు. విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించబడిన ఆలయం ఆధ్యాత్మిక కాంతిని ప్రసరించింది. ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు చదలవాడ అల్లూరి రెడ్డి, కార్యదర్శి భోదనపు వెంకటరెడ్డి, కోశాధికారి పబ్బిశెట్టి ఆదినారాయణ, గురుభవానులు మేడా రంగ సత్యనారాయణ, దాసరి హరిబాబు తదితరులు పర్యవేక్షించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలను పొందారని కమిటీ తెలిపింది.



## వాసవి విజన్ క్లబ్ పూర్వ అధ్యక్షులకు ఘన సన్మానం

**మార్కాపురం అక్టోబర్ 1 నీలగిరి వార్తా ప్రతినిధి :**

వాసవి విజన్ క్లబ్, వారు వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్సవమును పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం రాచపూడి పుల్లయ్య ధర్మ సత్రము నందు క్లబ్ పూర్వ అధ్యక్షు లైన వెలుగూరి వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, గుర్రం రామారావు, చినమనగొండ శివకుమార్ .ను అధ్యక్షులు లింగం పూర్ణచంద్ర రావు, ట్రెజరర్: దారా సుబ్బారావు సన్మానించడం జరిగినది, కార్యక్రమానంతరం ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించు కోవడం జరిగినది, ఈ కార్యక్రమమునకు రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, రీజియన్ సెక్రటరి: సూరే కేశవరావు, విజన్ క్లబ్ మాజీ కార్యదర్శి: పెసల సుబ్రహ్మణ్యం, యల్లంపల్లి సుబ్బారావు,ఆవోపా సభ్యులు పాల్గొనడం జరిగినది.



## మార్కాపురం శివారులో బహిరంగ మద్యం సేవనంపై కఠిన చర్యలు - డీ ఎస్ పి యూ నాగరాజు హెచ్చరిక

**మార్కాపురం, అక్టోబర్ 1: నీలగిరి వార్తా ప్రతినిధి :**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధమని, ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసు శాఖ స్పష్టం చేసింది. మార్కాపురం శివారు ప్రాంతాల్లో మద్యం సేవిస్తున్న వారి మీద ప్రత్యేక దృష్టిసారించామని డి.ఎస్.పి నాగరాజు తెలిపారు.సీఐ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ డీ వి ఎస్ నారాయణరావుతో కలిసి మాట్లాడిన ఆయన, ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించే అలవాటు ఉన్నవారికి ముందస్తు హెచ్చరికలతో పాటు అవగాహన కల్పించామని చెప్పారు.ఈ క్రమంలో బహిరంగ ప్రదేశాల్లో ఉంచబడిన మద్యం సీసాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ప్రజలు శాంతి భద్రతల కోసం సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఎస్ఐ సైదుబాబు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్పౌజ్ పెన్షన్లు పంపిణీ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం ద్వారకా నగర్ లో కొత్తగా మంజూరైన స్పౌస్ పెన్షన్ ను లబ్ధిదారు షేక్ గౌసియా కి వార్డు మెంబర్ టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలిబోయిన దేవుడు, ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, వెల్ఫేర్ క్రాంతి కుమార్, ఎంఎల్ హెచ్పి సుదీప్తి, వెలుగు సిఏ అచ్చి యమ్మ పాల్గొన్నారు



## గాంధీ జయంతి సందర్భంగా శ్రావణి హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం...

**మార్కాపురం, అక్టోబర్ 1: నీలగిరి వార్తా ప్రతినిధి :**



మార్కాపురం పట్టణంలోని కస్తూరిబాయి వీధిలో ఉన్న శ్రావణి హాస్పిటల్‌లో గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం ప్రతి జాతీయ పండుగ (నేషనల్ డే) సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ వస్తున్నట్లు ఆమె తెలిపారు. అదే తరహాలో ఈ సంవత్సరం గాంధీ జయంతిని పురస్కరించుకుని పశ్చిమ ప్రాంతానికి చెందిన మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. మహాత్మా గాంధీ సేవా మార్గదర్శకత్వాన్ని గుర్తు చేసుకుంటూ, స్థానిక మహిళల ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నాం" అని డాక్టర్ కనకదుర్గ తెలిపారు. మార్కాపురం మరియు పరిసర ప్రాంతాల్లోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ శిబిరం గుండా మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు, సూచనలు మరియు మందులు ఉచితంగా అందించబడతాయని హాస్పిటల్ వర్గాలు పేర్కొన్నాయి.

## మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన రఫీ...

**మార్కాపురం, అక్టోబర్ 1, నీలగిరివార్త: ప్రతినిధి**



మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలసిన మార్కాపురం టౌన్ వై ఎస్ ఆర్ సి పి సోషల్ మీడియా ప్రతినిధి షేక్ మొహమ్మద్ రఫీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "చెడుపై మంచి విజయమే విజయదశమి. ఈ పర్వదినం ప్రజలందరికి సకల భోగభాగ్యాలను అందించాలి," అని ఆకాంక్షించారు. అన్నా రాంబాబుతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు, అలాగే ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెగా డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

మెగా డీఎస్సీ తో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అభినంద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు నిబద్ధత తో పని చేసి ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చి దిద్దడం జరుగుతుందని తెలిపారు. నూతన అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, టిడిపి సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దాయన రామకృష్ణ, టిడిపి నాయకులు బేతిన నారాయణ, జనసేన మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, ఏఎంసీ డైరెక్టర్ గంగుమళ్ల స్వామి, కొవ్వూరు మండల బిజెపి అధ్యక్షురాలు డేగల సునీత , టిడిపి నాయకులు కాకర్ల సత్యేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, గెల్లా సురేష్ పాల్గొన్నారు



## మాట ఇచ్చి నిలబెట్టుకున్న చంద్రబాబు

### అర్హులైన వారందరికీ పెన్షన్లు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఎన్నికల ముందు ఇచ్చిన ఆమె మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నారని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా కూటమి ప్రభుత్వం అందిస్తుందని బుధవారం చోడవరం పంచాయతీ పి ఎస్ పేట గ్రామంలో వికలాంగుల వృద్ధులుకి పెన్షన్స్ పంపిణీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఆనందంగా సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం ఆశయమని ఆ దిశగా పాలన సాగుతుందని చెబుతూ పెన్షన్లు సభ్యులు పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రతినిధి గునూరు మల్లు నాయుడు , చోడవరం పంచాయతీ ప్రెసిడెంట్ బండి నూకాలమ్మ , గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, చోడవరం టౌన్ ప్రెసిడెంట్ చిన్న, మల్లి బాబు, పప్పు శ్రీను, ముడుసు గోవింద్, పార్ధు రాజు, సకురు కోటి , పి ఎస్ పేట ముఖ్య నాయకులు బీర రామకృష్ణ , కుమారి శ్రీనివాసరావు, కిలపతి శ్రీను,కొల్లు కోటేశ్వరరావు మాస్టర్, బొడ్డపాటి లక్ష్మణరావు , దండుపాటి శేఖర్, బొంతు నరసింహ రావు, జామిగోపి నాయకులు పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ కె హై స్కూల్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు చదువులమ్మ ఒడిలో అక్షరాలను దిద్ది, ఉపాధ్యాయుల క్రమశిక్షణతో విజ్ఞానాన్ని పొంది, ఉన్నత స్థాయిని చేరిన, చిన్ననాటి జ్ఞాపకాలను, గుర్తు చేసుకుని ఆనాటి స్నేహితులను ఆత్మీయంగా కలుసుకొని, విద్య నేర్పిన గురువులను సత్కరించుకోవడం మరపురాని జ్ఞాపకం అని సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ పూర్వపు విద్యార్థులు పేర్కొన్నారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని పరిమి రామారాయుడు మినీ ఫంక్షన్ హాల్ నందు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ 1999 -2000 సంవత్సర పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,, సిల్వర్ జూబ్లీ గెట్ టుగెదర్ సెలబ్రేషన్ నిర్వహించారు. స్నేహితులందరూ ఒకచోట కలిసి చదువు నేర్పిన గురువులను సత్కరించుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ డైరెక్టర్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ చిన్ననాటి నుండి అల్లరి చిల్లరిగా తిరుగుతూ ఆటపాటలతో కాలాన్ని గడుపుతూ విద్య పట్ల శ్రద్ధతో విజ్ఞానాన్ని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఆ విద్యార్థిని చూసినప్పుడు ఆ గురువుకు కలిగే ఆనందం మరపురాని జ్ఞాపకం అన్నారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి, సామాజిక విలువలను అర్థం చేసుకొని, సమాజానికి సహాయం అందిస్తూ, భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు, విద్యాసంస్థను వీడి 25 సంవత్సరాలు అయినా పాఠశాలను విద్య నేర్పున గురువులను స్నేహితులను కలుసుకోవడం మధురమైన జ్ఞాపకమని అన్నారు. పూర్వపు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. పూర్వపు విద్యార్థులు అనంతరం గురువులను సత్కరించుకున్నారు.




## ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ ఆవిర్భావ దినోత్సవం బుధవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు కొవ్వూరు పట్టణ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు మన్యం వీరభద్ర గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా మన్యం వీరభద్ర మాట్లాడుతూ సమాజ సేవలో తనదైన ప్రత్యేకతను కల్పించడంలో వాసవి క్లబ్ ముందుంటుందని, అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నామని పూర్వపు అధ్యక్షులను సత్కరించుకోవడం ఎంత సంతోషిదాయకమన్నారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ వాసవి క్లబ్ కార్యదర్శి, సత్య వరపు గుర్నాథ్, పూర్వపు అధ్యక్షులు మద్దుల సత్యనారాయణ కొల్లిపర శ్రీనివాస్ కాకి అనిల్ సూర్య వలివేటి ప్రసాద్, నాగవరపు మహేష్ కంకటాల రాంబాబు కేశ సురేష్ దేవతూ కృష్ణ ప్రసాద్ కక్కిరాల వీరభద్రరావు, వంకాయల శివరామకృష్ణ, నాగవరపు మహేష్ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



# కలకోవ జిల్లాపరిషత్ హైస్కూల్ నందు చోరీ, విలువైన వస్తువులను దొంగిలించిన దొంగలు

**తగు విచారణ చేసి దొంగతనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి**

**పాఠశాలప్రధానోపాధ్యాయులు తేజోరామ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు,మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది, వివరాల్లోకి వెళితే జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కలకోవ ప్రధానోపాధ్యాయులు తేజోరామ్ వివరాలు తెలియజేస్తూ, మంగళవారం రాత్రి సమయంలో పాఠశాలలో నాలుగు గదులు, ప్రధానోపాధ్యాయుల గది, స్టాఫ్ రూమ్, సైన్స్ ల్యాబ్ రూమ్, 9వ తరగతి గది రూమ్, తాళాలు పగలగొట్టి పాఠశాలలోని ఈ క్రింద తెలిపిన వస్తువులను దొంగతనం చేయడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. దొంగలించినవస్తువుల వివరాలు:1, ఆరు బ్యాటరీలు,2, సౌండ్ సిస్టమ్స్, 3, గ్యాస్ బండ, తగు విచారణ చేసి దొంగతనం చేసిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ కి పిటిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.





# ఆరు గ్యారెంటీ లు 420 హామీల పేరుతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదు

**- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01**

మునగాల: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గారెంటీలు 420 హామీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ఈ స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మల్లయ్య యాదవ్ అన్నారు, బుధవారం నాడు మునగాల వాసవి భవన్లో టిఆర్ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగరేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశంచేశారు, ఈనియోజకవర్గంలో ప్రజలే నా బిడ్డలని ప్రగాల్బాలు పలికిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రజలకు 22 నెలల కాలంలో చేసింది ఏమీలేదని విమర్శించారు,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఏ ముఖంపెట్టుకొని ప్రజలను ఓటు అడుగుతున్నారని విమర్శించారు,రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి మంత్రులు హెలికాప్టర్లలో ప్రయాణాలు చేసి ప్రజలను విస్మరించినారని అన్నారు,రాష్ట్రంలో రైతులను కార్మికులను ప్రతి ఒక్క రంగాన్ని విస్మరించి కాంట్రాక్టర్లు కమిషన్ల పేరుతో పరిపాలన చేస్తున్నారని విమర్శించారు రాష్ట్రంలో రైతులు యూరియా దొరకక హరి గోస పడుతుంటే ముఖ్యమంత్రి మంత్రులు కమిషన్ల పేరిట ప్రజలను ఇబ్బందులకు గురి చేసినారని,నేడు ఏ ముఖం పెట్టుకొని గ్రామాలలో ఓట్లు అడుగుతారని అన్నారు, ఈ బతుకమ్మకు ఆడబిడ్డలకు రెండేసి చీరలు ఇస్తానని ప్రగల్బాల్ పలికి ఒక్క చీర కూడా ఇవ్వకుండాఈ బతుకమ్మ కు కూడా తెలంగాణలో మహిళా సోదరమణులను మోసం చేసినఘనత కాంగ్రెస్ పార్టీది, ఈరాష్ట్రంలో 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్.పరిపాలనలోనే అభివృద్ధి జరిగిందని 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల పైగా అప్పులు చేసి కాంట్రాక్టర్ ల పేరుతో మంత్రులు పంచుకున్నారని విమర్శించారు, గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాలను గుర్తించి ఓట్లు అడగటానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ ఆరుగారెంటీలు అమలు ఎందుకు చేయలేదని నిలదీయాలని ప్రజలను విజ్ఞప్తిచేశారు, మునగాల మండలంలో అన్ని గ్రామాలలో బి.ఆర్.ఎస్.పార్టీ గులాబీ జెండాను ఎగరేయాలని అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయతో పనిచేసుకొని పార్టీని గెలిపించాలని దిశ నిర్దేశం చేశారు, ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ ,సింగిల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, వల్లపు రెడ్డి రామ్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్రావు,బి.ఆర్.ఎస్.పార్టీ మండలఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, నాగిరెడ్డి,మాజీ ఎంపీటీసీ నర్రా ఇంద్రసేనారెడ్డి, మాజీమండల పార్టీఅధ్యక్షులు కోదాటి అరుణ ప్రదీప్,మహిళానాయకురాలు రాణి, మునగాల గ్రామశాఖఅధ్యక్షులు ఉడుం కృష్ణ, ఎల్పి రామయ్య,మండలయూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి,లక్య నాయక్, గడ్డం లింగయ్యయాదవ్, ఎల్ నాగబాబు,జిల్లపల్లి ప్రసాద్, మరియు అన్ని గ్రామాలఅధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# దేవరకొండలో నేడు రావణ సంహార( దహన) కార్యక్రమం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ దసరా ఉత్సవ కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, పెద్దరామాలయం దేవరకొండ, ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పెద్ద రామాలయం నుండి దేవతా మూర్తులచే శావా ను భక్తుల భజనలు కోలాటాలు, భజా బజంత్రీలు, పాండవుల వేషధారణ తో పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బయలుదేరునని ఆలయ ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు తెలిపారు. అనంతరం శమీ పూజ నిర్వహించి రావణ సంహార దహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వేలంపాటలో పాల్గొన్న దంపతులు కొండ్ర శ్రీశైలం మల్లేశ్వరి యాదవులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అదనపు కలెక్టర్ సీతారామరావు కు శమీ పూజకు ఆహ్వానం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విజయదశమి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు జరుగు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన వలసినది కోరుతూ అదనపు కలెక్టర్ సీతారామరావు కు బుధవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో శ్రీ సంతోషిమాత దేవాలయం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, గోపారపు రాజు లు ఆహ్వన పత్రిక అందజేశారు. వారివెంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి సందర్భంగా శమీ పూజకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విజయదశమి సందర్భంగా గురువారం సాయంత్రం జరుగు షమీ పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల మండల పరిషత్ కార్యాలయంలో షమీ పూజ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయదశమి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లో ఏర్పాటుతో పాటు షమీ పూజ నిమిత్తం జమ్మి చెట్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. క్యూ లైన్ లతోపాటు, మంచినీటి సౌకర్యం, లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీరి వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, గోపారపు రాజు , మున్సిపల్ సిబ్బంది వేణు తదితరులు పాల్గొన్నారు.



# దేవీనవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు

**నిర్వహించిన పోటు అశోక్ కుమార్ ప్రశాంతి దంపతులు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీనాయకులు పోటు అశోక్ కుమార్, ప్రశాంతి,దంపతులు బుధవారం దేవినవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈపూజకార్యక్రమంలో కొక్కిరేణి గ్రామప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని అశోక్ కుమార్ ప్రశాంతి దంపతులు అమ్మవారిని కోరారు.





# ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్**

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 1:**

గట్టుప్పల మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి ఈ పర్వదినాన్ని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడు పై మంచి విజయం సాధించిన రోజు విజయదశమి అన్నారూ.విజయదశమి రోజు పాలపిట్టను చూస్తే శుభం కలుగుతుందని అమ్మవారి ఆశీస్సులు ప్రజల దీవెనఎల్లపుడు ఉండాలని ఈ దసరా మరిన్ని విజయాలను అందించాలని ప్రజలందరూ సుఖశాంతులతో దసరా ఉత్సవాలు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ తెలిపారు తెలిపారు

# సిపిఐ పార్టీకి రెండు ఎంపీటీసీ స్థానాలు ఇవ్వాలి

**- సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్**

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 1:**

నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీకి రెండు ఎంపీటీసీ స్థానాలు ఇవ్వాలని ఆ పార్టీ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ జిల్లా కమిటీ నుండి అనుమతులు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంని మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలుపుతూ కోరారు.కార్యక్రమంలో వెల్మ కన్న. గ్రామ శాఖ కార్యదర్శి కందాల ముత్యాలు రైతు సంఘం నాయకులు వల్ల పెంటయ్య గ్రామ శాఖ కార్యవర్గ సభ్యుడు బషీర్ తదితరులు పాల్గొన్నారు



# మునగాలమండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**ఆరోగ్యకరమైన వాతావరణంలో సంతోషంగా ఉత్సవం జరుపుకోవాలి.**

**గొడవలు, తగాదాలు పెట్టుకోరాదు.**

**జూదం, బెట్టింగ్ లు, లాటరీలు నిర్వహించవద్దు.**

**డీజే ల ఏర్పాటుకు అనుమతిలేదు.**

**- ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01**



మునగాల:దసరా పర్వదినం సందర్భంగా మునగాల మండల పోలీస్ శాఖ తరపున మండల ప్రజలకు, పోలీసులు సిబ్బందికి మండల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ దసరా పండుగ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విజయదశమి ప్రజల జీవితాల్లో తేజస్సు, విజయాన్ని తేవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించు కునేవారు సంతోషకరమైన వాతావరణంలో, ఆరోగ్యకరంగా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సవం నిర్వహించుకోవాలని ఈసందర్భంగా కోరారు.మండల పోలీసులు శాఖ ప్రజలు నిర్వహించుకునే ఉత్సవానికి పటిష్ట భద్రత కల్పిస్తుంది, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు,అని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని క్రీడా పోటీల విషయంలో క్రీడాస్థలం గొడవలు పెట్టుకోవదని కోరారు. లాటరీ, బెట్టింగ్ లు నిర్వహించరాదనిసూచించారు. జంతువులను హింసించే విధంగా పోటీలు పెట్టవద్దు, జూదం పోటీలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్లు రెచ్చిపోయే అవకాశంఉన్నదని ఎవరికైనా ఉచితాలు, బహుమతులు,లోన్స్, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు ఉన్నాయంటే నమ్మి ఆన్లైన్ లో డబ్బులు చెల్లించవద్దని,బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం ఏ.టీ.ఎం, క్రెడిట్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్ చేయాలి అంటే ఓ.టి.పి. లు చెప్పవద్దు దీని వెనక సైబర్ మోసగాళ్ళు ఉన్నారని గుర్తించాలని అన్నారు.

# మామూళ్ల మత్తులో మునిగిన ఎక్సైజ్ శాఖ అధికారులు..!

**నీలగిరి వార్త/ అక్టోబర్ / నల్గొండజిల్లా బ్యూరో**

మర్రిగూడ మండలం శ్రీ సాయి వైన్స్ నుంచి విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ విత్తనవిడిగా సొమ్ము చేసుకుంటున్నారు ఇదే తంతు జిల్లా అంతట సంచరిస్తుందని అని ప్రజల ఆరోపిస్తున్నారు.మునుగోడు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలను సైతం బేకతారు చేస్తూన్న వైన్స్ యాజమాన్యం చూసి చూడనట్టు, వ్యవహరిస్తున్న అధికార గణం. అని ప్రజలు ముక్తకంఠంతో మొత్తుకుంటున్నారు. సందులో సడే మీ అన్న చందంగా మద్యం ప్రియుల నుంచి అదనపు వసూళ్లు చేస్తున్న సిండికేటు గాళ్ళు. మండల వ్యాప్తంగా ఏ నైటు వెళ్ళినా బెల్ట్ షాపులలో ఏ బ్రాండు మద్యం ఆయన సునాయాసనంగా అందుబాటులో దొరుకుతుందని ప్రజలు విస్మయం చెందుతున్నారు.మందుబాబులకు వైన్స్ షాప్ లలో కావలసిన బ్రాండ్ దొరకదని ఈ బెల్ట్ షాపుల్లో మాత్రం ఎలాంటి మద్యం కావాలన్నా సమయ సందర్భాలతో నిమిత్తము లేకుండా దొరకటం కాలు ఆశ్చర్యకరమని ప్రజలు చర్చించుకుంటున్నారు.
నిబంధనలకు విరుద్ధంగా ఒక్కటే కాంపౌండు లో మూడు వైన్స్ షాపులు ఉండటం కూడా ఇందుకు నిదర్శనమని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇందులో ఒరిజినల్ ఏదో కలిసి ఏదో గుర్తించని రీతిలో బందోబస్తుగా తయారు చేసి అమ్మటం కనిపిస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఏరులై పారుతున్న కల్తీ మద్యం అటువైపు కన్నెత్తి కూడా చూడని ఎక్సేంజ్ శాఖ అధికారులు.ముడుపుల మత్తులో చూసి చూడనట్టు వదిలేస్తున్న అప్కారి శాఖ అధికారి. మునుగోడు ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తున్నట్టు నటిస్తున్న మద్యం వ్యాపారులు. కానీ ఎమ్మెల్యే ఆదేశాలను సైతం అధికారులు వైన్ షాప్ అధికారులు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారముగా కల్తీ మద్యాన్ని సైతం ఏరులై పారిస్తున్న ప్రశ్నించే నాధుడే కరువయ్యాడని తక్షణమే సంబంధిత ఉన్నతాధికారు లు స్పందించి ఈ యొక్క అక్రమ మధ్యాన్ని, కల్తీ మద్యాన్ని నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు వాపోతున్నారు







# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**బుధవారం రోజు మహిషాసుర మర్దిని రూపంలో అమ్మవారు**

**(వైభవంగా జరిగిన శ్రీ గణేశ రుద్ర సహితనవచండి హోమనము)**

**అమ్మవారి అనుగ్రహం పొందిన సంకష్టహర కాలనీ భక్తులు..**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధికి నీలగిరి వార్త.**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీభవా నీదేవీ (భువనేశ్వరి)శరన్నవరాత్రఉత్సవములు–2025 దేవి నవరాత్రుల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అస్మత్ గురువరేణ్యులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో.. తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువ బడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్నమాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ స్వరూపిణీ శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారి శరన్నవరాత్ర ఉత్సవములను పురస్కరించుకొని బుధవారము మహర్నవమి పర్వకాలములో సింహ వాహనము పై మహిషాసురమర్దిని మహాదేవీ స్వరూపములో అలంకృతురాలై సిద్ధిధాత్రి మహాదేవిగా పూజలందుకొని భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ భవానీ( భువనేశ్వరి) అమ్మవారిని దర్శించి అనుగ్రహాశీస్సులు పొందగలరు.శుభం. వైభ వంగా జరిగిన శ్రీ గణేశ రుద్ర సహిత నవచండీ హవనము శ్రీసంకష్ట హరమ హాగణపతి క్షేత్రములో భవానీదేవీ శరన్నవ రాత్ర ఉత్సవములను పురస్కరించుకొని బుధ వారం మధ్యాహ్నము 12 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు అఖండ అమ్మవారి ప్రీత్యర్థం బ్ర.శ్రీ గంగవరం ఆంజనేయశర్మ గురువుగారి సమక్షములో బ్రాహ్మణోత్తముల సహకారముతో శ్రీ గణేశ రుద్ర సహిత నవచండీ హవనము పూర్ణాహుతి తదనంతరము భక్తులకు అన్నప్రసాద వితరణ వైభవంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమములో మహిళామణులతోపాటు సమస్త భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు. చివరి రోజు కావడంతో కామారెడ్డి ఇటుపక్క ప్రాంత ప్రజలు కానీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు.

**యజ్ఞం సంపత్కుమార శర్మ..**
**(ప్రధానార్చకులు)**

సెల్:8885299917

**ఆలయ కమిటీ:**

సుతారి అంజయ్య (అధ్యక్షులు)
సెల్:9441954494
బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)
సెల్:9951053181
బెల్దె విశ్వనాథం (కోశాధికారి)
సెల్:9848149611
మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా

**- నిలిచిన బొల్లారం జట్టు.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి (బొల్లారం)**

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా కబడ్డీ టోర్నమెంట్ పోటీలు నాగిరెడ్డిపేట్ మండల్ బొల్లారం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లారం జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు దాతలు 20 వేల బహుమానం రన్నర్ కు పదివేల నగదు బహుమానం ఇవ్వడం జరిగింది.



# నియమం ఒక వైపు, ఆశ మరో వైపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సాధారణంగా పండుగంటేనే కోలాహలం.. విందు భోజనం. ముఖ్యంగా దసరా అంటే మాంస ప్రియులకు నైవేద్యం, మహావిందు తప్పనిసరి. ఈసారి దసరా పండుగ రోజునే గాంధీ జయంతి రావడంతో మాంస ప్రియులకు పెద్ద సవాల్ ఎదురైంది. గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు పూర్తిగా మూసివేయాలనే ప్రభుత్వ నిబంధన... మాంస ప్రియులను ఒక రోజు ముందు రాత్రంతా నిద్ర లేకుండా చేసింది. 'డెడ్‌లైన్' ఫియర్..అర్ధరాత్రి దాటితే అంతే అక్టోబరు 1న అర్ధరాత్రి 12 గంటల తర్వాత మాంసం అమ్మకాలకు అనుమతి ఉండదు. దీంతో దసరా నాడు విందు ఏర్పాటు చేసుకోవాలనుకున్నవారు 'మిడ్‌నైట్ డెడ్‌లైన్' లోపు మాంసాన్ని కొనుగోలు చేయక తప్పని పరిస్థితి. ఫలితంగా.. బస్టాండ్ ప్రాంతంలోని మటన్ షాపుల వద్ద అక్టోబరు 1వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచే రద్దీ మొదలైంది. రాత్రి గంట గంటకు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. షాపుల ముందు కిక్కిరిసిన జనం క్యూ కట్టారు. ఈ క్యూలో నిలబడ్డవారు కేవలం సాధారణ జనం మాత్రమే కాదు,చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చినవారూ ఉన్నారు. మాంసం తీసుకోవడానికి పర్మిషన్ తిరస్కరణ సరిగ్గా రాత్రి 11:59 నిమిషాలప్పుడు షాపు యజమానులు లెక్కలు కట్టడం ప్రారంభించారు. అర్ధరాత్రి 12 గంటల గంట మోగగానే... మాంసం దుకాణాలకు తాళాలు పడే అవకాశం ఉండడంతో క్యూలో ఉండి ఒక్క నిమిషం తేడాతో మాంసం దక్కాదేమో అన్న ఆందోళన లో మాంసం ప్రియురాలు ఉన్నారు. తమ 'మాంసం వీసా' తిరస్కరించబడుతుందో అనే బాధతో ఇదేం బాధ అని కలవరపడ్డారు. దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలన్న ఆకాంక్ష,గాంధీ జయంతి నిబంధనను గౌరవించాలన్న తపన... రెండూ కలిసి



మాంస ప్రియులను ఒక రోజు ముందు రాత్రి అలర్ట్‌గా, ఉండేలా చేశాయి. వ్యాపారులకు కాసుల వర్షం సాధారణంగా ఉదయాన్నే మూతపడే షాపులు, అర్ధరాత్రి 12 గంటల వరకు తెరిచే ఉంచాయి. "మా జీవితంలో ఇటువంటి వ్యాపారం ఎప్పుడూ చూడలేదు. కేవలం ఆరు గంటల్లోనే పది రోజుల అమ్మకాలు జరిగాయి.దసరా పండుగ,గాంధీ జయంతి రెండూ కలవడం మాకు 'బోనస్' లా మారింది,"అని ఓ మటన్ షాప్ యజమాని సంతోషం వ్యక్తం చేశారు.మొత్తంగా,గాంధీ జయంతి కారణంగా దసరా పండుగకు ఒక్క రోజు ముందు మాంస ప్రియులు పడిన తిప్పలు,అర్ధరాత్రి వరకు సాగిన వారి 'ఆఖరి గంటల పోరాటం'.

# బిబిపేట మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



సద్దుల బతుకమ్మ పండగ కావడంతో బిబిపేట మండల లో కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో సద్దుల బతుకమ్మ పండగ లో మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ప్రతి సంవత్సరం ఆడపడుచులతో సాంప్రదాయ ప్రకారంగా జరుపుకోవడం జరుగుతుంది అని ఈసారి కూడా మహిళలతో ఆటపాటలతో బతుకమ్మ పండుగను గ్రామ పెద్దలు నుండి మొదలుకొని ప్రతి ఒక్కరు ఈ పండుగను నేడు విజయదశమి ఉన్నందున అందరూ ఈరోజు ఎలాంటి ఘర్షణలు లేకుండా సాంప్రదాయ ప్రకారం అందర్నీ కలుపుకపోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమాని ఈ సందర్భంగా చివరి రోజు కావున ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎంపీడీవో పూర్వచంద్ర కుమార్, గ్రామపంచాయతీ ఈవో రమేష్, ఎస్సై ప్రభాకర్, మహిళ కానిస్టేబుల్ కూడా ఉండి చెరువు దగ్గర ఎలాంటి అపాయం జరగకుండా చివరి రోజు కావడంతో బందోవస్తు నిర్ణయించారు.



# మహిషాసుర మర్దిని గా శ్రీ కనకదుర్గ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 10వ రోజైన బుధవారం మహిషాసుర మర్దిని గా కనకదుర్గ అమ్మవారు దర్శనమిచ్చారు. దుర్గా అమ్మవారి సహస్ర నిమ్మకాయలు తో విశిష్ట అలంకరణ చేసి, వేకువ జాము నుండి శ్రీ సూక్త సహిత సహస్ర రక్షలు, పంచామృత అభిషేకములు, హోమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ తెలియజేశారు. మహిళలు, భక్తులు చే నిత్యం లలితా సహస్రనామ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయంభు గణపతి దేవాలయం, దుర్గమ్మ ఆలయాలు, పరదేశమ్మ ఆలయంలో దుర్గమ్మ పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు. మండలంలో దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాల్లో దుర్గా శరన్నవరాత్రుల్లో నిత్యం శ్రీ సూక్త విధానంలో భవాని భక్తులచే సామూహిక కుంకుమ పూజలు, నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



చెడు పై మంచి సాధించిన విజయంగా దసరా విజయదశమి జరుపుకుంటారని రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ విప్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ శమీ పూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలయ్ బలాయ్ తీసుకొని, పెద్దల ఆశీర్వాదం తీసుకొని శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం మన సంస్కృతి సంప్రదాయాల్లో భాగమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ విజయదశమి అందరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంచి ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ విజయదశమి నుండి ప్రతి ఒక్కరి జీవితంలో మరిన్ని విజయాలు సాధించేలా ఆశీర్వాదం ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆ అమ్మవారిని ప్రార్థించారు

# మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ - మున్సిపల్ చైర్మన్

**- నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి(నాగిరెడ్డిపేట్)**

విజయదశమి పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డి మండల పరిసర ప్రాంత ప్రజలకు నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ మన సమాజంలో నైతిక విలువలకు, ఐక్యతకు, సౌభ్రాతృత్వానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విజయం, సంతోషం నిండాలని, కుటుంబాల్లో శాంతి, ఆనందాలు వెల్లివిరియాలని కుడుముల సత్యనారాయణ ఆకాంక్షించారు. దేవి శక్తి కృపతో నాగిరెడ్డిపేట్ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ పండుగను ఏకతా, సదభిప్రాయాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతలో సానుకూల ఆలోచనలు, ధైర్యం, సేవా భావం పెంపొందడానికి దసరా పండుగ ప్రేరణనిస్తుందనీ శ్రీధర్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

# గంగులయ్యకు రోజ్ వుడ్ నామా పలక బహుకరణ

**అభిమానాన్ని చాటుకున్న జన సైనికుడు కమల్**

**అల్లూరి జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి**




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి గంగులయ్య సేవలు అమూల్యమై నవన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు, జనసేన పార్టీ చేపట్టిన కార్య కమాలు,తన భుజాలపై వేసుకొని గిరిజనులకు తెలియజేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి గంగులయ్య ని ఆయన సేవలను జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గంగులయ్య పేరును ప్రతిపాదించడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చైర్మన్ పదవి కి ఆమోదించడం అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన శ్రేణుల్లో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. గిరిజన సంప్రదాయాలపై పూర్తి అవగాహన ఉన్న ఏకైక వ్యక్తి గంగులయ్య ని సంస్కృతిక పూర్వవైభవానికి గంగులయ్య కృషి చేస్తారనీ వివరణ ఇచ్చారు.వంపూరు గంగులయ్య కి మరెన్నో పదవులు రావాలని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుచున్నామన్నారు.. జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా!! వంపూరు గంగులయ్య మాట్లాడుతూ కళలు,మన గిరిజన సాంప్రదాయాలు అంతరించిపోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాంప్రదాయాలు దేశ ఔన్నత్యాన్నీ చాటుతాయని చెప్పారు.

# ఘనంగా చిట్టూరి అన్నవరం జన్మదిన వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం పుట్టినరోజు వేడుకలను కొవ్వూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆయన స్వగృహం నందు తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసిన కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల ఆనందోత్సవాల మధ్య చిట్టూరి అన్నవరం కేకును కట్ చేసి అందరికీ అందించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యక్షులు గండ్రోతు సురేంద్ర,తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్టా ఏడుకొండలు,తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, నాయకులు దాసరి కృష్ణ, మసా ఆనంద్, బి.వెంకటేశ్వరావు, పాల్గొన్నారు



# ప్రభుత్వ పించన్లుపంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ పింఛన్లను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం పి.ఎస్.పేట గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సంక్షేమ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గిర్మాజిపేట లో మహా ప్రసాద విస్తరణ కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగరమందు గిర్మాజీపేట పాత కూరగాయల మార్కెట్ వీధి యందు శ్రీదేవి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గాపతి కౌశిక్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఎంతో వైభవోపేతంగా నిర్వహించబడుచున్నది

దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ఎంతో వైభవపేతంగా నిర్వహించబడినది ముఖ్య అతిథులుగా వరంగల్ ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంఏ. సుకూర్ విచ్చేసి గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, ముఖ్య అతిథులుగా విచ్చేసి మహా అన్నదాన కార్యక్రమమును ప్రారంభించబడినది పై కార్యక్రమంలో శ్రీ దేవి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గా పతి కౌశిక్. కందాల యాదగిరి నర్ర శశికాంత్ వనం శశి జూల రజనీష్ నర్ర బబ్లు జస్వంత్ నితీష్ సంతోష్ నిఖిల్ సాయి యూత్ సభ్యుల సమక్షంలో పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించ డం జరిగినది. పై కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం ఏ సుకుర్ మాట్లాడుతూ లోకమాత జగన్ని మాత సర్వలోక సంరక్షణ ప్రదాయిని అయిన ఈ జగన్ని మాత ప్రతిస్వరూపమే శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు నేను విచ్చేయడం నా యొక్క పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ కులమతాలకతీతంగా ఎంతో వైభవపేతంగా శ్రీదేవి యూత్ అసోసియేషన్ యువజన సభ్యులంతా ఎంతో సమైక్యంగా ఈ మహోన్నత కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అని సర్వేజనా సుఖినోభవంతు ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆ దేవి



మాతను ప్రార్థిస్తున్నట్టు వివరించారు. పై కార్యక్రమంలో శ్రీ గోవిందరాజ స్వామి ప్రధానార్చకులు శ్రీ వరియోగుల శ్రీనివాస స్వామి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఎంతో వైవోపేతంగా నిర్వహించుచున్న శ్రీదేవి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గా పతి కౌశిక్ కి వారి సహచరులందరికీ వారి సహచరులందరికీ మా గోవిందరాజస్వామి వారు అదేవిధంగా ఆ దుర్గామాత నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు వర్ధిల్లాలని కోరుకుంటూ ఈ మహన్నదాన మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ ఆ దుర్గామాత కృపా కటాక్ష వీక్షణాలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు వివరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలసిన మైనార్టీ నాయకులు అయూబ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



కాంగ్రెస్ నీ అధికారంలోకి తీసుకొచ్చిన డైనమిక్. పవర్ ఫుల్. యంగ్ టైగర్ ప్రజల మనిషి నిరుద్యగుల ఉద్యోగ ప్రధాత. మహిళల అభివృది కై తపించే అన్నయ్య. కార్యకర్తల అభిమాన నాయకుడు. రేవంత్ రెడ్డి ని తన క్యాంపు ఆఫీస్ లో కలసి వారికీ మరియు వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శు భాకాంక్షలు తెలుపుతూ. రానున్న రోజుల్లో ఇంకా రాష్ట్రన్ని అన్ని విధాలుగా అభివృది వైపు పయనించే విధంగా ఆ దేవుడి అనుగ్రహం రాష్ట్ర ప్రభుత్వమ్ పై ప్రజల పై ఉండాలని కోరుతూ. శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ అయూబ్.

## దసరా విజయదశమి దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఆయిల్ పెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ బసీర్బాగ్... పరిశ్రమల భవన్ లోని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ ప్రధాన కార్యాయలంలో దసరా నవరాత్రుల సందర్భంగా ఈ రోజు తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైనవని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ఆయిల్ ఫెడ్ రైతులు సుభిక్షంగా ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని జంగా రాఘవ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతు బిడ్డనైనా తనకురైతులకు సేవ చేసే అవకాశం సమర్పించడం తమకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర రైతులు సుఖ సంతోషాలు,సంపద పెరగాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దయ వల్లే వర్షాలతో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు జలకళతో ఉన్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఆయిల్ ఫెడ్ రైతులకు కల్పించిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. శంకరయ్య,ఓఎస్డి, జనరల్ మెనేజర్ సుధాకర్ రెడ్డి,ప్రాజెక్ట్స్ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్,హెచ్ ఆర్ మెనేజర్ స్వప్న, మార్కెటింగ్ మెనేజర్ తిరుమలేశ్వర్ రెడ్డి,ఒపిడి మెనేజర్ ప్రవీణ్ రెడ్డి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## క్రికెటర్ తిలక్ వర్మను కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అయుబ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆది వారం జరిగిన ఏసియా కప్ టీ 20 ఫైనల్ లో పాకిస్థాన్ తో తలపడిన భారత్. ఉత్కంఠ మ్యాచ్ లో. భారత్ ను. ఒంటి చేత్తో టీమ్ ను గెలిపించిన. తెలుగు తేజం తిలక్ వర్మ ని స్వయంగా కలసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తలుపుతూ. రానున్న రోజుల్లో. ఇంకా చాలా అద్భుతమైన విజయాలు భారత్ కు అందించాలని. ఆ దేవుడిని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అయూబ్.



## ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా రేపు గురువారం మధ్యాహ్నం 03:00 గంటల నుండి తేదిబీ 03-10-2025 ఉదయం 05:00 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.

వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్., ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్ నుండి ఐనవోలు ఆర్చ్ వెంకటాపురం, కరుణాపురం మీదుగా వెళ్లవలెను, కరీంనగర్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు,కొత్తపేట, ఎనుమాముల, లేబర్ కాలనీ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను,హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నెలు క్రాస్ నుండి వెళ్లవలెను.ఉర్సు గుట్టకు వచ్చే వాహనాల కోసం క్రింది ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడము జరిగినదనీ హన్మకొండ హంటర్ రోడ్ నుండి ఉర్సు గుట్టకు వచ్చే వాహనాలు కొలంబో హాస్పిటల్, %దీ=% నగర్ ఎదురుగా గానుగ ఆయిల్ పాయింట్ దగ్గర,ఆకుతోట ఫంక్షన్ హాల్,నాని గార్డెన్ %జీవీ% స్కూల్ నందు మీ యొక్క వాహనాలను పార్కింగ్ చేయగలరు.కడిపికొండ నుండి వచ్చే వాహనాలు భారత్ పెట్రోల్ పంపు దగ్గర పార్కింగ్ చేయగలరు,%=ూ% జంక్షన్ నుండి వచ్చే వాహనాలు, లవ్లీ ఫంక్షన్ హాల్ ఓపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గర పార్కింగ్ చేయగలరు,కరీమాబాద్ నుండి వచ్చే వాహనాలు భీరన్న గుడి దగ్గర పార్కింగ్ చేయగలరనీ పోలీసులు తెలిపారు.

## నగర ప్రజలకు విజయదశమి పండగ శుభాకాంక్షలు నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విజయదశమి పర్వదినం సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయంగా విశ్వాసాన్ని సూచిస్తుందని. అంతిమంగా మంచి శక్తులే విజయం సాధిస్తాయనే నమ్మకాన్ని దసరా పండుగ బలపరుస్తుందని మేయర్ తెలిపారు.



## హైదరాబాద్ హైటెక్స్ లో మేరా దేశ్ పహాలే - ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోడీ జీ" ప్రదర్శనను

వీక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




హైదరాబాద్ హైటెక్స్‌లో మనోజ్ ముంతాషిర్ రచన%-%నిర్మాణంలో, శ్రీ దీపక్ గట్టాని దర్శకత్వంలో రూపొందిన మేరా దేశ్ పహలే %-% ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ జీ" ఘన ప్రదర్శనలో రాష్ట్ర పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి వెంట ఉప్పల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సురేష్ బాబు గ పాల్గొన్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాజీ గవర్నలు బండారు దత్తాత్రేయ,విద్య సాగర్ రావు పద్మ శ్రీ మంద కృష్ణ , పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ , రఘునందన్ రావు ,ఎమ్మెల్సీ కొమురయ్య శాసనసభ్యులు సినీ ప్రముఖులు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు. వద్నగర్‌లో సాధారణ కుటుంబంలో పుట్టి బాల్యం నుంచి, ఆర్ఎస్ఎస్‌లో ప్రాచారక్‌గా కష్టసాధనతో ఎదుగుతూ, 1992లో లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన సాహస ఘట్టం వరకు ప్రతి అంకం మన కళ్లముందు ప్రత్యక్షంగా ఆవిష్కృతమైంది. తరువాత గుజరాత్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపి, చివరికి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో మూడు సార్లు వరుసగా ప్రజల విశ్వాసం పొందిన ప్రధానిగా ఆపరేషన్ సిందూర్, రామ్ మందిర్, ఆర్టికల్ 379 మరియు ట్రిపుల్ తలాక్ వంటి మహా ఘట్టాలతో భారత్‌ను గర్వపడేలా చేసిన మోదీ జీ జీవన గాధను ఈ సంగీత రూపకంలో అద్భుతంగా ప్రతిబింబించారు. దేశ భక్తిని రగిలించే సంగీతం, మనసును కదిలించే నటన, కట్టిపడేసే కథనం ఇవన్నీ కలసి మోదీ జీ జీవితం ఒక యుగప్రేరణగా మిగిలేలా చేశాయి.

# దసరా శరన్నవరాత్రులలో నిత్యాన్నదానం

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని దామునాపల్లి గ్రామంలో శ్రీ పరదేశమ్మ తల్లి దేవాలయం వద్ద దసరా శరన్నవరాత్రులు పది రోజులు నిత్య అన్నదానం ను ఘనంగా నిర్వహించినట్లు సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు. శ్రీ పరదేశమ్మ దేవాలయంలో శరన్నవరాత్రుల్లో భవాని భక్తులకు జరిపించుతున్నటువంటి నిత్య అన్నదానము నకు బుధవారం మాజీ సర్పంచ్ బలిరెడ్డి సత్యారావు రూ.5,000లు విరాళం అందజేసారని తెలియజేశారు. ప్రతినిత్యం వేకువ జామునే శ్రీ సూక్త విధానాల్లో పంచామృత హరిద్ర, కుంకుమ అభిషేకాలతో దుర్గ అమ్మవారు కు భవాని భక్తులచే ప్రత్యేక పూజలు జరిపించినట్లు గురు భవాని తలారి ఈశ్వరరావు తెలిపారు. గ్రామంలోని భవాని దీక్షపరులే కాక, ఇతరులకు కూడా అమ్మవారు అన్నప్రసాదాన్ని సంతృప్తిగా అందజేస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలియజేశారు. మైచర్లపాలెంలో గ్రామ దేవత శ్రీ కనకదుర్గ అమ్మవారు సన్నిధిలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల సందర్భంగా భవాని భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదానం జరిపినట్లు మాజీ సర్పంచ్ బూరె కనక నరసింహం (బుజ్జిబాబు) తెలిపారు. వేకువజామునే దుర్గామాతకు భక్తులచే సామూహికంగా పసుపు కుంకుమ అభిషేకములు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు



## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం పోలీస్ స్టేషన్ లో గంజాయి కేసు నమోదు చెయ్యడం జరిగిందనీ చోడవరం పోలీసులు తెలిపారు. ఎస్.కె దస్తగిరి( 46)( అబ్బరాజు పాలెం, తుల్లూరు మండల్, గుంటూరు జిల్లా) సదరు వ్యక్తి ఏజెన్సీ లోని ఒడిస్సా ప్రాంతంలో సుమారు 2కిలోల గంజయిని కొనుక్కొని తను దానిని సేవించడానికి అని తీసుకువెళ్తుండగా చోడవరం పోలీసులకు సమాచారం అందడంతో అతన్ని అదుపులోకి తీసుకొని. అతని వద్ద నుండి 1.900 కిలోగ్రామ్ గంజాయి, 1 ఆండ్రాయిడ్ మొబైల్, 1 కీప్యాడ్ మొబైల్, యమహా ఆర్15 బైక్ స్వదిన పరుచుకోన్నట్లు చోడవరం ఎస్సై తెలిపారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.




# పేదల సంక్షేమమే - కూటమి ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర తెదేపా కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు

అల్లూరి జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్యేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా పాడేరు మండల కేంద్రం గొందూరు గ్రామ పెన్షన్ దారులకు పంచాయతీ అధికారులతో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా నెరవేరుస్తున్నారని,ఎన్టీఆర్ భరోసా దేశంలోనే అద్భుతమైన సంక్షేమ పథకం అన్నారు.ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ లబ్ధిదారుల వారి గృహాల్లోనే వెళ్లి చేతికి చేరడం వల్ల కుటుంబ కళ్ళల్లో ఆనంద వ్యక్తం అవుతుందన్నారు. పేదల కోసం ఇంత పెద్ద పథకాన్ని రూపకల్పన చేసి అమలు చేసిన తెలుగుదేశం పార్టీకి, దీన్ని అత్యంత పారదర్శకంగా, ఘనంగా అమలు చేస్తున్న సీఎం నారా చంద్రబాబునాయుడు కి కోట్లాది కుటుంబాలు రుణపడి ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తోనే సాధ్యపడుతుందన్నారు. వైసిపి చేస్తున్న దుష్ప్రచారాలను ఎవరు నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భూ రెడ్డి రాము పంచాయితీ వీఆర్వో పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న ముఠా అరెస్ట్



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభం ఆశ చూపిస్తూ ప్రజల నుండి కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి 5లక్షల92వేల రూపాయలతో పాటు, 684.5 గ్రాముల బంగారు నాణాలు,150 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు 1.తెప్పాలి సైదులు, తండ్రి పేరు బిక్షం, వయస్సు 55, స్వగ్రామం గడ్డి పల్లి, సూర్యాపేట జిల్లా. ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.2. మనుబోతుల రామకృష్ణ, తండ్రి పేరు సాయిరామ్, వయస్సు 36, నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.3. పొడిల సురేష్ కుమార్, తండ్రి పేరు వెంకటనర్సయ్య, వయస్సు 35, స్వగ్రామం పెన్ పహాడ్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం, పాలకుర్తి, జనగామ జిల్లా.4.పొడిల శ్రీధర్, తండ్రి ఆంజనేయులు, వయస్సు 30, స్వగ్రామం హుజూర్ నగర్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం పాలకుర్తి, జనగామ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ.. పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాలోని ప్రధాన నిందితుడు తెప్పాలి సైదులు తన భార్య నారాయణమ్మ పేరు మీద హెబ్సిబా పేరుతో ఒక సంస్థను 2023 సంవత్సరంలో ఏర్పాటు చేసాడు. అనంతరం ప్రధాన నిందితుడు 2024 సంవత్సరంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక లాభాలు ఆశ చూపిస్తూ చీటీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ చిట్టీ లో చేరే వారు ముందుగా ఆరు వేల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. సభ్యులు చెల్లించిన డబ్బులో నాలుగు వేలు తన వద్దనే డిపాజిత్ చేసుకొని మిగితా రెండు రెండు వేల రూపాయలకు సభ్యులకు ఈ సంస్థపై నమ్మకం నమ్మకం కలిగేందుకు సభ్యులకు రెండు వేల రూపాయల విలువ వస్తువులను అందజేస్తాడు వాస్తవంగా ఈ వస్తువుల విలువ కేవలం మూడు వందలు మాత్రమే వుంటాయి. ఈ సంస్థ లో ఒక సభ్యుడు ఎన్ని సభ్యత్వాలైన పొందవచ్చు. ఇందులో జాయిన్ అయిన ప్రతి సభ్యుడికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 20 నెలల పాటు డబ్బు ను తిరిగి అందజేసేవాడు. ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని సుమారు 28, 493 సభ్యత్వాలను నమోదు చేసుకోవడంతో పాటు వీరి నుండి 4వేల రూపాయల చొప్పున మొత్తం 11 కోట్ల39 లక్షల రూపాయలు ప్రజల డబ్బు ను తన వద్దనే భద్రపరుచుకొని వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అదే కాకుండా నిందితుడు సభ్యులకు కేవలం మూడు వందల రూపాయల విలువ వస్తువులను అందజేయడం ద్వారా మరో4కోట్ల 84 లక్షల రూపాయలను మోసం చేసినట్లుగా పోలీసుల దర్యాప్తు లో నిర్ధారణ అయింది.ముఖ్యంగా ప్రజలు అత్యాశతో ఈ సంస్థ లో లక్షల్లో పెట్టుబడి కూడా జరిగింది. ఈ సంస్థపై పోలీసులకు పలు పిర్యాదులు రావడంతో పాటు ఈ ముఠా సభ్యులు ప్రజల సొమ్ము తో తప్పించు పారిపోయే ప్రమాదాన్ని గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి విచారించగా ఈ ముఠా పాల్పడే మోసం పోలీసులకు వెల్లడించడంతో పాటు ఈ ముఠా వసూల్ చేసిన డబ్బును వివిధ 17 బ్యాంకుల్లో జమ చేసినట్లుగా గుర్తించిన పోలీస్ అధికారులు, 5కోట్ల 48 లక్షల, 64 వేల రూపాయలకు సంబంధించి ఎలాంటి లావా దేవీలు జరగకుండా బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడం జరిగిందని. ప్రధాన నిందితుడు పై గతంలో మెదక్, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇల్లందు, ఎల్. బి నగర్ పోలీస్ స్టేషన్ల లో సుమారు పదికి పై గా చీటింగ్ కేసులు ఉన్నట్లు వరంగల్ సీపీ వెల్లడించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ ప్రజలు అధిక మొత్తం లో లాభం వస్తున్నది అని బోగస్ కంపెనీ లను నమ్మి ఎక్కువ మొత్తం లో డబ్బులు జమ చేస్తే ఎప్పుడో ఒకప్పుడు ఆ కంపెనీ బోర్డ్ తిప్పేస్తారు అప్పుడు మొత్తం నష్టపోతారు. ఇటువంటి మోసాగాళ్ల మాటలు నమ్మకుండా డబ్బులు పెట్టుబడి పెట్టేముందు జాగ్రత్తగా ఆలోచించాలి తక్కువ సమయం లో ఎక్కువ లాభం వస్తున్నదని చెబితే ఎవరు నమ్మవద్దని సీపీ ప్రజలకు సూచించారు.

ఈ ముఠా పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్న పేట, టాస్క్ ఫోర్స్ ఏసీపీ నర్సయ్య, మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్ పవన్, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, పాలకుర్తి ఎస్. ఐ, టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ వంశీ కృష్ణ, దిలీప్,తో టాస్క్ ఫోర్స్ మరియు పాలకుర్తి పోలీస్ సిబ్బంది ని పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రులో పదవరోజు మహిషాసుర మర్ధినిగా అలంకరణ పుష్పరత సేవ, పూర్ణహౌతి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహెూత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. పడవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్దిధాత్రి దుర్గక్రమంలో భోధయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోను అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం అమ్మవారికి వసంతోత్సవం, సాయంకాలం పుష్పరత సేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ రోజు మధ్యాహ్నం గంటలు 12-00లకు నవరాత్ర మహెూత్సవాల పూర్ణాహుతి జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగరావు కుటుంబ సమేతంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే శ్రీ నన్నపునేని నరేందర్, హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు మరియు అనేకమంధి భక్తులు పాల్గొన్నారు.రేపు అమ్మవారికి ఉదయం సామ్రాజ్య పట్టాభిషేకం, చక్రస్నానం అనంతరం ద్వజారోహణం నిర్వహించబడతాయి. ఈ రోజు కార్యక్రమాలకు గోవా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ విశ్వజిత్ రాణే మరియు శ్రీమతి దేవ్యా రాణే, ఎమ్మెల్యే గోవా, ఐశ్వర్య రాణే, అరుంధతి రాణే తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి.



## జీఎస్టీ పై రైతులకు అవగాహన

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండలం లోనీ సింది పుట్టులో సర్పంచ్ దంగయతి పోర్తిమ్మ,ఉప సర్పంచ్ కోడా సాధురం గ్రామ రైతులకు జీఎస్టీ పై అవగాహన కల్పించారు. వ్యవసాయ ట్రాక్టర్ లకు గతంలో 12 శాతం జిఎస్టి ఉండగా,ఇప్పుడు 5 శాతానికి తగ్గిందనీ., ట్రాక్టర్ల టైర్లకి విడి భాగాలకు గతం లో 18 శాతం నుంచి ఇప్పుడు 5 శాతానికి తగ్గించటం జరిగిందనీ.,అదే విధంగా డ్రిప్ స్ప్రింక్లర్లకు గతం లో 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించటం జరిగిందనీ.మిగతా వ్యవసాయ పరికరాలకు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించటం జరిగిందనీ.,బయో పెస్టిసైడ్ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించటం జరిగిందన్నారు.ఈ విధంగా అన్ని వ్యవసాయ పరికరాల పైన జీఎస్టీ తగ్గించటం వలన ట్రాక్టర్లు. మిగతా వ్యవసాయ పరికరాలకు యాభై వేల నుంచి 30 వేల వరకు ప్రతి పరికరానికి ధర లు తగ్గుతున్నాయి.అని దీనిని రైతు సోదరులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తో పాటు. వ్యవసాయ అధికారి జి మురళీకృష్ణ.వ్యవసాయ సహాయకులు సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే-కూటమి ప్రభుత్వ ధ్యేయం దారెలా సర్పంచ్ పాండురంగ స్వామి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజల సంక్షేమాన్ని అగ్రగామిగా తీసుకుని ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రజలకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా దేశంలోనే అద్భుతమైన సంక్షేమ పథకం. రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల కుటుంబాలు దీని ద్వారా ప్రత్యక్ష లబ్ధి పొందుతున్నాయి. ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ లబ్ధిదారుల చేతికి చేరడం వల్ల కుటుంబాల్లో ఆనందం, సంతోషం నెలకొంటోంది. పేదల కోసం ఇంత పెద్ద పథకాన్ని రూపకల్పన చేసి అమలు చేసిన తెలుగుదేశం పార్టీకి, దీన్ని అత్యంత పారదర్శకంగా, ఘనంగా అమలు చేస్తున్న సీఎం నారా చంద్రబాబునాయుడు గారికి కోట్లాది కుటుంబాలు రుణపడి ఉన్నారు" అని అన్నారు.పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో లబ్ధిదారులు తమ తమ పెన్షన్లు అందుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ప్రతి నెల ఒకటవ తేదీ మాకు పండుగరోజు లాంటిదే" అని పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు కార్యక్రమంలో మహిళ పోలీస్ కూడ వరలక్ష్మి సచివాలయం సిబ్బంది టీడీపీ నాయకులు చవితియా గోపాలం స్థానిక ప్రజలు,కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## ట్యాంక్‌బండ్‌పై కనులవిందుగా సద్దుల బతుకమ్మ వేడుకలు!

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై వైభవంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యంలో తరలివచ్చిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి ఆడిపాడారు. లేజర్ షో ఆకట్టుకుంది.






## పెన్షన్ పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షురాలు

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షురాలు సంధ్య పాల్గొన్నారు. ముంచంగిపుట్టు మండల కేంద్రం లో పెన్షన్ పంపిణి కార్యక్రమం చేపట్టగా మండల అధ్యక్షురాలు. కిల్లో సన్యాసమ్మ (సంధ్య) పింఛన్ పంపిణీ చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలో వచ్చిన మొదటి నెల నుంచే వృద్దులకు 4000, వేలు వికలాంగుల లకు 6000,వేలు పెన్షన్లు పెంచమని, పెంచిన పెన్షన్లు దేశంలో ఎక్కడ లేని విధంగా, ప్రతి నెల1న అవ్వ తాత లకు ఇంటివద్దకే అందిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని, అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి అవ్వ తాత లకు వివరించి,కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసమే కట్టుబడి పని చేస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామూర్తి, రాష్ట్ర ఎస్టిసెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,ఆడికటియ తిరుపతిరావు ,పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీపాంగి శాస్త్రి బాబు,మాజీ మండల అధ్యక్షులు,కిల్లో బలరాం ,మండల సంయుక్త కార్యదర్శిమండి ప్రభాకర్ రావు మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గంపరాయి గంగాధర్, బూత్ ఇంచార్జ,చెట్టి నవీన్ కుమార్, అశోక్ కుమార్,పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

ప్రజలంతా పండగ సంతోషంగా జరుపుకోవాలి.

వరంగల్ జిల్లా కి దసరా పండుగ ఒక ప్రత్యేకం.

బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



చెడుపై మంచి సాధించిన విజయం ఆసురీ శక్తులపై దైవత్వం సాధించిన విజయమే ఈ విజయదశమి. మహిషాసురునిలోని కామ, క్రోధ, లోభ, మోహాలు మనిషిలో ఉంటే మనిషి పతనం వైపు పయనిస్తాడని, అందుకే మనలోని కామ, క్రోధ, లోభ, మోహాలను జయించడమే నిజమైన విజయదశమి పండుగ. ఈ పండుగ రోజు వరంగల్ జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ, హిందూ బంధువులకు విజయదశమి శుభాకాంక్షలు.

## సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ కోసం తగిన భవన ఎంపికకు

- ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముందడుగు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ కోసం తగిన భవనాల ఎంపికకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముందడుగు వేసి బుధవారం స్వయంగా పరిశీలించారు. హనుమకొండలోని కుడా కార్యాలయం, కాజీపేట డివిజన్ మున్సిపల్ కార్యాలయం, హనుమకొండ డి ఎం హెచ్ ఓ (%ణవీనూ%) కార్యాలయాలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీతో పాటు హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (%+ఔవీజ%) కమిషనర్ అధికారులు, కూడా పాల్గొన్నారు. ఈ మేరకు అధికారులు భవనాలపై పూర్తి వివరాలను ఎంపీకి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ మంజూరవడం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఎన్నో ఏళ్ల కల అన్నారు. వారికి తగిన భవనాన్ని త్వరగా ఖరారు చేసి, ఈ సెంటర్ ప్రారంభం కోసం చర్యలు వేగవంతం చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. వెల్‌నెస్ సెంటర్ ప్రారంభమైతే కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు సులభంగా, నాణ్యమైన వైద్యసేవలు అందుతాయని తెలిపారు. స్థానికంగా మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే నా లక్ష్యం అని పేర్కొన్నారు.వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అనంతరం హనుమకొండ లోని కనుక దుర్గ కాలనీలోని ఎంపీ నివాసంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ మంజూరు కోసం అహర్నిశలు కృషి చేసి సాధించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ని కలసి కృతజ్ఞతలు తెలియజేసారు. వెంటనే భవన పరిశీలనకు చర్యలు తీసుకోవడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.



# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కొత్తపల్లి మండల జడ్పిటిసి బరిలో కాంగ్రెస్ పార్టీ నుండి బోనాల అశోక్

## - కాంగ్రెస్ అధిష్టానం చూపు బోనాల అశోక్ వైపు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

**నీలగిరి వార్త:**

ఈ నెలలో జరగనున్న స్థానిక జడ్పిటిసి ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి బోనాల అశోక్ పోటీలో నిలుస్తున్నట్టుగా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చూపు బోనాల అశోక్ వైపు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మండలంలోని ఎలగందుల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తగా, యువ నాయకునిగా, న్యాయవాదిగా బోనాల అశోక్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించినట్లయితే అశోక్ పేరును టికెట్ కేటాయింపులో ప్రముఖ జాబితాలో చేర్చే అవకాశం ఉంది. పార్టీ పరంగా చేపడుతున్న కార్యక్రమాలలో అశోక్ చురుగ్గా పాల్గొంటున్న విషయాలు పార్టీ అధిష్టానం పెద్దల దృష్టిలో ఉన్నట్లు మండలంలోని పలువురు కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. గతం నుండి కాంగ్రెస్ పార్టీ పార్టీతో, అనుబంధ సంఘాల నాయకులతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండడం అశోక్ కి కలిసొచ్చే అవకాశంగా ఉంటుందని కార్యకర్తలు చెప్తున్నారు. మండలంలో అజాతశత్రువుగా, నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీకి పని చేసే క్రమశిక్షణ కార్యకర్తగా అశోక్ గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం తపిస్తుంటారని గ్రామాల అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తారని పార్టీ కార్యకర్తలు చెప్పారు. దశాబ్ద కాలం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వీరాభిమానిగా కూడా అశోక్ కు ప్రత్యేకమైన ముద్ర ఉ%శీ%ది. కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి మండల జడ్పిటిసి టికెట్ రేసులో బోనాల అశోక్ కు కేటాయించేందుకు అధిష్టానం కొంత సానుకూలంగా ఉంటుందనే ఆశాభవాన్ని మండల కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లిబుచ్చుతున్నారు. ఈ సందర్భంగా బోనాల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరంగా తాను చేసిన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని తనకు టికెట్ కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చూపులో తాను ఉండడం చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ



యువతకు అవకాశం కల్పిస్తుందని ఆ కోటలోనే తనకు జడ్పిటిసి టికెట్ వస్తుందని ఆశాభావాన్ని అశోక్ వ్యక్తపరిచారు.

# స్థానిక ఎన్నికల ప్రవర్తన నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి

ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలపై ప్రత్యేక సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో నేడు బుధవారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) మీటింగ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో అమల్లోకి వచ్చే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుందని, ఎన్నికల ప్రక్రియలో న్యాయం పారదర్శకత శాంతి భద్రత కోసం ఇది అవసరమని వివరించారు అభ్యర్థులు రాజకీయ పార్టీలు పోలీసులు మీడియా ప్రతినిధులు తదితరులు హాజరైన ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను స్పష్టంగా తెలియజేశారు. ఓట్లు కోసం డబ్బు బహుమతులు మద్యం పంచరాదు అధికారిక వనరులు ఉపయోగించ రాదు మతం కులం ప్రాంతం పేరుతో ఓట్లు అడగరాదు ఓటర్లకు ప్రలోభాలు చూపరాదు ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరగాలని స్పష్టం చేశారు ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా ఆరోగ్యకరమైన ఎన్నికల వాతావరణాన్ని కొనసాగించాలని అధికారులు సూచించారు ఈ సమావేశంలో పాల్గొన్న మండల ఎంపీడీవో ఎమ్మార్వో స్థానిక ఎస్సై వివిధ పార్టీల రాజకీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి ఎస్సై ఆర్. లావణ్య విజయ ప్రస్థానం



- కృషి, పట్టుదలతో యువతకు ఆదర్శం. - కష్టపడితే ఫలితం వస్తుందనడానికి ఇది నిదర్శనం.
- బీసీ వెల్ఫేర్ అధికారిగా ఎంపిక కావడం అభినందనీయం
-రామారెడ్డి ఎస్సై ఆర్. లావణ్య ని అభినందించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త:**

రామారెడ్డి ఎస్సై లావణ్య గ్రూప్-1 ద్వారా బీసీ వెల్ఫేర్ అధికారిగా ఎంపిక కావడం అభినందనీయమని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్సై లావణ్య ఎస్పీని కలవగా ఆమెను ఎస్పీ సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్సై లావణ్య ఎక్సైజ్ కానిస్టేబుల్ నుంచి గ్రూప్-1లో జిల్లా అధికారిగా నియామకం కావడం గొప్ప విషయమన్నారు. కష్టపడితే ఫలితం వస్తుందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. రామారెడ్డి ఎస్సై లావణ్య 2018లో ఎక్సైజ్ కానిస్టేబుల్గా ఎంపికయ్యారని, 2020లో సివిల్ ఎస్సైగా, 2025లో గ్రూప్%-%1లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పోస్టును సాధించడం ద్వారా అసాధారణ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. సిద్దిపేట జిల్లా



చేబర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించి ఆసక్తితో విద్యను అభ్యసించారన్నారు. పోలీస్ ఉద్యోగంలో ఎదురయ్యే సమస్యలు, ఆటుపోట్లు, సమయ పరిమితులను అధిగమిస్తూ, లభించిన ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని గ్రూప్%-%1 ఉద్యోగాన్ని సాధించడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో ప్రొబెషనరీ పూర్తి చేసిన అనంతరం నస్రుల్లాబాద్ రామారెడ్డి ఎస్సైగా విధులు నిర్వహించారని తెలిపారు. పోలీసు విధులలో ఎలాంటి రిమార్కులు లేకుండా అనేక అవార్డులు, రివార్డులు అందుకున్నారన్నారు. భవిష్యత్తులో కూడా తన ప్రతిభతో మంచి పేరు సంపాదించి, ప్రజలకు సేవ చేస్తూ తనదైన ముద్ర వేసుకోవాలని ఆకాంక్షించారు

# ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా సెమీ యాత్ర

వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**







వేములవాడ పట్టణంలో గత 25 సంవత్సరాల నుండి బిజెపి నాయకులు రామ కృష్ణ ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతులలో పండుగలు నిర్వహించు కునేందుకు నిర్వచనం గా ప్రతి పండుగకు కార్యక్రమాలు నిర్వహించడం వారికి వారే సాటి ఈ సందర్భంగా ఎడ్ల బండ్ల మరియు బైక్ కార్ ల ర్యాలీతో వేములవాడ పురవీధుల గుండా కాషాయ దళం తొక్కింది అన్నట్లు సేమియాత్ర కొనసాగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయ పండుగలను సంప్రదాయ పద్ధతులలో సనాతన ధర్మాన్ని కాపాడుతూ పండుగలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాపెల్లి శ్రీధర్ కుమ్మరి శంకర్ రేగుల మల్లికార్జున్ సంటి అంజిబాబు బండ మల్లేశం వైభవ్ బాలరాజు సంటి మహేష్ పట్టణ కమిటీ నాయకులు సీనియర్ నాయకులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి స్థానిక పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కేంద్రమంత్రికి బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేసి దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని వారు వేడుకున్నారు అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా పండగలను జరుపుకోవాలని కోరుకున్నారు అనంతరం సంటి మహేష్ ను కేంద్ర మంత్రి కండువా కప్పి అభినందించారు రాబోయే దసరా వేడుకలను ప్రశాంతంగా జరిగే విధంగా స్థానిక బిజెపి శ్రేణులు వేడుకలను నిరంతరం పర్యవేక్షించాలని కేంద్ర మంత్రి వారికీ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో మాంసం విక్రయాలు జరుగుతే కఠిన చర్యలే..

వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో అక్టోబర్ రెండవ తేదీ గురువారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని చికెన్ మటన్ చేపల దుకాణదారులు విక్రయాలు చేయరాదని నిబంధనలు ఉల్లంఘించి మాంసం విక్రయాలు చేస్తే మున్సిపల్ చట్టం 2019 కఠిన చర్యలు తీసుకోబడును అని వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్

- కుడుముల సత్యనారాయణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**



విజయదశమి పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డి మండల పరిసర ప్రాంత ప్రజలకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ మన సమాజంలో నైతిక విలువలకు, ఐక్యతకు, సౌభ్రాతృత్వానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విజయం, సంతోషం నిండాలని, కుటుంబాల్లో శాంతి, ఆనందాలు వెల్లివిరియాలని కుడుముల సత్యనారాయణ ఆకాంక్షించారు. దేవి శక్తి కృపతో ఎల్లారెడ్డి ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ పండుగను ఏకతా, సదభిప్రాయాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతలో సానుకూల ఆలోచనలు, ధైర్యం, సేవా భావం పెంపొందడానికి దసరా పండుగ ప్రేరణనిస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అభిప్రాయపడ్డారు.

# భారత్ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత అన్నప్రసాద వితరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భారత్ దుర్గా సేవా సమితి భారత్ రోడ్ వారి ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద వితరణ ( అన్నదానం ) కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అన్నప్రసాదం స్వీకరించాడనికి 45, 46, 47 వార్డుల నుండి భారత్ రోడ్, పెద్ద బజార్, గడిరోడ్, చిన్న కసాబ్ గల్లీ, కమ్మరి గల్లీ పరిసర ప్రాంతాల్లోని ప్రజలందరూ కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించారు. ఇట్టి అన్నప్రసాద కార్యక్రమం లో భారత్ దుర్గా సేవా సమితి ప్రతినిధులు గెరిగంటి లక్ష్మినారాయణ, బోడ్డు కుమార స్వామి, తాటిపల్లి సునీల్, చెన్నం స్వామి, కాకర్ల రవికుమార్, బట్టు భాస్కర్, బోడ్డు శ్రావణ్, మంత్రి బాలి, చింతల రాజు, సంగమేశ్వర్, సాయికుమార్, సాయి ఈశ్వర్, గెరిగంటి నిఖిల్, సుశీలు, పాండు, మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిజామాబాదు అర్బన్ నియోజకవర్గానికి చెందిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెందిన 475 చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ, ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ , ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్ , నూడ చైర్మన్ కేశ వేణు, గ్రంధాలయ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.





# దేవీ నవరాత్రుల ముగింపు సందర్భంగా మాలదారులకు శుభాకాంక్షలు

- తెలిపిన

గణేష్ నాయక్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండకు చెందిన బీజేవైఎం నాయ కులు గణేష్ నాయక్ పది రోజులుగా దేవీ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులకు మరియు మాలదారులకు నవరాత్రులు పది దినాలు ముగిసిన సంద ర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు





# క్రీడల్లోకి రాజకీయాలను తేవొద్దు

## మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ

తాజాగా ముగిసిన ఆసియకప్ ఎన్నడూ లేని విధంగా వివాదస్పదంగా జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా, ఇండియా, పాకిస్తాన్ ప్లేయర్ల ప్రవర్తనతో ఈ సారి ట్రోఫీ హాట్ హాట్ గా నడిచిం. పెహల్గాం దాడికి నిరసనగా భారత క్రికెటర్లు.. పాక్ క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేసేందుకు నిరాకరించారు. రెండు లీగ్ మ్యాచ్ లతోపాటు, ఫైనల్ ముగిశాక కూడా వారు ఈ విధంగానే ప్రవర్తించారు. అలాగే పాక్ క్రికెటర్లు కూడా మైదానంలో లేకిగా ప్రవర్తించారు. బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ తుపాకితో కాల్చుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా, బౌలర్ హారీస్ రవూఫ్ ఫైటర్ జెట్లు నేలకూలినట్లుగా గెశ్చర్ వేసి, ఐసీసీతో మొట్టికాయలు వేసుకున్నారు. ఈక్రమంలో టోర్నీలో దాయాదుల మధ్య జరిగిన మూడు మ్యాచ్ లు హాట్ గా నడిచాయి. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్ లో పాక్ పై 5 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కప్పును సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓవరాల్ గా ఈ టోర్నీలో మూడుసార్లు పాక్ ను ఇండియా చిత్తు చేసిం. తాజాగా ఇండియా, పాక్ ఆటగాళ్ల తీరుపై 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు, మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ వ్యాఖ్యానించాడు. క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని కిర్మాణీ ఘాటుగా విమర్శించాడు. తాము ఆడిన కాలంలో ఆటను, రాజకీయాలను వేర్వేరుగా చూసేవాళ్లమని, ఇండియా నుంచి పాక్ కు, పాక్ నుంచి ఇండియాకు ఆటగాళ్లు వచ్చి మ్యాచ్ లు ఆడేవారని, అయితే ప్రస్తుత తరుణంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆసియాకప్ లో ఇరుదేశాల క్రికెటర్లు .. రాజకీయాలను ఆటల్లోకి తీసుకొచ్చారని ఆక్షేపించాడు.ఆసియాకప్ లో ఆటగాళ్ల ప్రవర్తన చూసి చాలా సిగ్గుగా అనిపించిందని, ఈతరం ఆటగాళ్లకు ఏమైందని కిర్మాణి వ్యాఖ్యానించాడు. ఆసియాకప్ లో జరిగినది విచారకరమైందని, ఈ విషయంపై స్పందించాలని తనకు ఎన్నో మెసేజీలు వచ్చాయని పేర్కొన్నాడు. క్రికెట్ జెంటిల్మన్ గేమ్ అని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఈసారి ఆసియాకప్ నిర్వహణ వివాదాలకు గురైన సంగతి తెలిసిందే. పాక్ హెూం మంత్రి, పీసీబీ ఛీఫ్, ఏసీసీ అధ్యక్షుడు అయిన మోహ్సిన్ నఖ్వీ నుంచి కప్పును స్వీకరించబోమని, టీమిండియా తేల్చి చెప్పడంతో నఖ్వీ ఆ కప్పును తన వెంట తీసుకెళ్లడం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యిం. తాజాగా జరిగిన ఘటనలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరుస్తున్నాయని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ

2025 మహిళల వరల్డ్?కప్? టోర్నమెంట్?లో భారత్ శుభారంభం చేసిం. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్?లోనే భారత్ ఘన విజయం సాధించిం. గువాహటి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్?లో శ్రీలంకపై టీమ్ఇండియా 59 పరుగుల తేడాతో నెగ్గిం. డక్ వర్త్ లూయిస్ ప్రకారం 47 ఓవర్లలో 271 పరుగుల ఛేదనలో దిగిన లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయ్యిం. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3, స్నేహ్ రానా, శ్రీ చరణి చెరో 2, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్, అమన్?జోత్ కౌర్ తలో 1 వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మ్యాచ్?ను ఇరుజట్లకు 47 ఓవర్లకు కుంచారు. భారత్ 269-8 పరుగులు చేసిం. ఇక డక్?వర్త్ లూయిస్ ప్రకారం శ్రీలంక టార్గెట్?ను 271గా నిర్ణయించారు. ఈ ఛేదనలో లంక 30 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిం. ఓపెనర్ హాసిని పెరీర (14 పరుగులు)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసిం. ఆ తర్వాత వన్? డౌన్?లో వచ్చిన సమరవిక్రమ (29 పరుగులు)తో కెప్టెన్ అటపట్టు (43 పరుగులు) మంచి భాగస్వామ్యం నిర్మించిం. రెండో వికెట్ కు ఈ ఇద్దరూ 52 పరుగులు జోడించారు.ఈ జోడీని జట్టు స్కోర్ 82 వద్ద దీప్తి శర్మ విడగొట్టిం. అటపట్టు 43 పరుగులకు ఔట్ అయ్యిం. ఆ తర్వాత లంక వికెట్లు త్వరత్వరగా కూలాయి. సమరవిక్రమ (29), వింశీ గుణరత్నే (11), కవిశ దిల్హారీ (15), అనుష్క సంజీవని (6) స్వల్ప స్కోర్లకే ఔట్ అయ్యారు. దీంతో 140 రన్స్?కు లంక 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిం. అంతకుముందు తొలుత బ్యాటింగ్? చేసిన టీమ్ఇండియా 47 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసిం. అమన్ జోత్ కౌర్ (57 పరుగులు), ఆల్?రౌండర్ దీప్తి శర్మ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో స్నేహ్ రానా (28 పరుగులు, 15 బంతుల్లో) రఫ్ఫాడించిం. వీళ్లతోపాటు ప్రతీకా రావల్ (37 పరుగులు), హర్లీన్ డియోల్ (48 పరుగులు), హర్మన్?ప్రీత్ కౌర్ (21 పరుగులు) ఆకట్టుకున్నారు. లంక బౌలర్లలో ఇనోకా రనవీర 4 వికెట్లు దక్కించుకుంది. ఉదేశిక ప్రబోధిని 2, కులసూరియా, చమరి ఆటపట్టు తలో 1 వికెట్ పడగొట్టారు.



# భారత్‌కు క్షమాపణలు చెప్పిన పీసీబీ చీఫ్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ భారత్?కు క్షమాపణలు చెప్పారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఇకపై కొత్తగా మొదలుపెట్టాలని అన్నారు. నఖ్వీ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ తర్వాత ట్రోఫీని తనతో తీసుకెళ్లారు. ఈ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించిం. నఖ్వీ ఇంతకాలం మొండిగా ఉన్నారు, కానీ ఇప్పుడు దిగివచ్చారు. ట్రోఫీని తిరిగి ఇవ్వడంపై కూడా స్పందించారు.నఖ్వీ మాట్లాడుతూ.. ఏసీసీ సమావేశంలో, “ఏం జరిగిందో జరగకూడదు, కానీ ఇప్పుడు మనం కొత్తగా ప్రారంభించాలి. సూర్యకుమార్ యాదవ్ స్వయంగా వచ్చి ట్రోఫీని తీసుకెళ్లవచ్చు.” దుబాయ్‌లో మంగళవారం (సెప్టెంబర్ 30)న ఏసీసీ సమావేశం జరిగిం. ఇందులో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అంశాన్ని లేవనెత్తిం. ఆ తర్వాత నఖ్వీ క్షమాపణలు చెప్పారు. ఫైనల్‌లో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. నఖ్వీ చాలాసేపు ఎదురుచూశారు, కానీ టీమ్ ఇండియా ఆటగాళ్లు అంగీకరించలేదు. ఆ తర్వాత నఖ్వీ ట్రోఫీ, మెడల్ రెండింటినీ తీసుకుని వెళ్లిపోయారు.పాకిస్థాన్ నుంచి కూడా నఖ్వీకి కష్టాలు పెరుగుతున్నాయి. మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది నఖ్వీని వ్యతిరేకిస్తూ.. ఆయన ఒక పదవికి రాజీనామా చేయాలని అన్నారు. నఖ్వీ పీసీబీ చీఫ్‌గా ఉండటంతోపాటు పాకిస్తాన్ హెూంమంత్రిగా కూడా ఉన్నారు. అఫ్రిది టెలికాం ఆసియా స్పోర్ట్‌తో మాట్లాడుతూ.. నఖ్వీ ఒక పదవికి రాజీనామా చేయాలి. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉం.మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ మాట్లాడుతూ.. క్షమాపణలు చెబుతున్నారా లేదా అనే వేరే విషయం. ట్రోఫీ అతని వ్యక్తిగత ఆస్తి కాదు, అతను ఎలా తీసుకెళ్లారు. ఔట్ అయితే బ్యాట్, బాల్ తీసుకుని వెళ్లినట్లుగా ఉంది ఇది.



# టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యేస్ట్ రేటింగ్స్

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్?లో అభిషేక్? వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్?లో ప్రస్తుతం టాప్ ర్యాంక్?లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్?లో ఈ ఫార్మాట్?లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్? కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్? రికార్డ్? కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్?లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్? సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్? విషయానికొస్తే ఆసియా కప్?లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్?కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్? ప్లేస్?లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్?లో 17 వికెట్లతో టాప్?లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్?తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్?లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్?తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్?లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్?ల్లో 200.00 స్ట్రైక్ రేట్?తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్?లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్?గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్?తో 6 ఇన్నింగ్స్?ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్?లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్?తో భారత్?ను విజేతగా నిలిపాడు.



# ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.

# సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు

## నటి దీపికా పదుకొణె సమాధానం



గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్స్ తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

# మన శంకరవరప్రసాద్ గారు

## శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.




# గ్రామీణ నేపథ్యంలో సాగిన ఇడ్లీకొట్టు

'ఓజీ' సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర దసరా జోరు మొదలైంది. ఆ సందడిని మరింత పెంచేలా కన్నడ నుంచి... తమిళం నుంచి పండగ సినిమాలొస్తున్నాయి. అందులో భాగంగా వచ్చిన చిత్రమే 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు. పెద్దగా హడావుడి లేకుండానే సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? తదితర విషయాలను తెరకెక్కించారు. సొంతూరుకి వెళ్లామంటే అక్కడ కనిపించే ప్రతి చెట్టు, కొట్టు, బడి, గుడి, తారసపడే వ్యక్తులు, పలకరి ంపులు... ఇలా ప్రతిదీ ఓ కథ చెబుతానంటుంది.ప్రతి జ్ఞాపకం ఓ సినిమానే. ధనుష్ కూడా తాను పుట్టి పెరిగిన ఊరికి వెళ్లినప్పుడు మెదిలిన జ్ఞాప కాలు... అక్కడి ఒక సాధారణ ఇడ్లీ కొట్టు స్ఫూర్తితోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ఆరంభంలోనే ప్రకటించాడు. నిజ జీవిత పాత్రలు, సంఘటనల నుంచి వచ్చిన ఈ కథతో వెంటనే కనెక్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఉన్న ఊరునీ, కన్నవాళ్లనీ వదిలి పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికీ తెరపై తమ జీవితాన్ని చూసుకున్నట్టే అనిపిస్తుంది. మనవైన మూలాల్ని ఆవిష్కరించే ఇలాంటి కథలకు ప్రేక్షకుల్ని కనెక్ట్ చేయడం సులభమే కావొచ్చు కానీ, ఆ కథని రెండున్నర గంటలపాటు అంతే ఆసక్తికరంగా నడిపించడంలోనే అసలైన సవాళ్లు ఉంటాయి. ఈ విషయంలో ధనుష్ ప్రథమార్థం వరకూ విజయవంతవ ంయ్యారు. సెకండాఫ్‌లో ఆయన కథని మరో దారి పట్టించినట్టు అనిపిస్తుంది. దాదాపు సన్నివేశాలు ఆకాశ్ (అరుణ్ విజయ్) ఈగో చుట్టూనే సాగడంతో అదొక కథ, ఇదొక కథ అన్న భావన కలుగుతుంది. మళ్లీ పతాక సన్నివేశాలతో అసలైన ఇడ్లీ కొట్టు కథలోకి వచ్చేసినట్టు అనిపిస్తుంది. ఆరంభ సన్నివేశాలతోనే ధనుష్ సొంతూరుకి తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. శివ కేశవులు చనిపోవడంతో కథ ఆసక్తికరంగా మారుతుంది. తండ్రి నడిపిన ఇడ్లీ కొట్టుని మురళి ఏం చేశాడు? దానిపై ఓ నిర్ణయానికొచ్చాక అతను ఎలాంటి పాట్లు పడ్డాడు? శివ కేశవులు చేసినంత రుచిగా ఇడ్లీలు చేయడం ఎలా సాధ్యమైందనే విషయాలు సినిమాకి కీలకం. ఇడ్లీ కొట్టుని మళ్లీ కొత్తగా నిర్మించు కోవాల్సి రావడం, ఆ సంఘటనని ఎ÷–లాష్‌బ్యాక్‌లో తల్లిదండ్రులతో ముడిపెట్టడం తరహా సన్నివేశాలు మళ్లీ సినిమాని అసలైన కథలోకి తీసుకొచ్చినట్టు అనిపిస్తాయి.

